ప్రజాశక్తి

శనివారం 8 మార్చి 2025 | 8 పేజీలు

ఎన్‌టిఆర్ | కృష్ణా

అటకెక్కిన ఎన్నికల హామీలు

● ఉచిత బస్సు, ఆడబిడ్డ నిధి, తల్లికి వందనం అమలుకు నేటి నుండి సిపిఎం ప్రజా చైతన్య యాత్రలు

● మహిళా దినోత్సవం రోజున ప్రారంభం... ● ఉగాదినాడు ముగింపు...

ప్రజాశక్తి - కృష్ణా ప్రతినిధి

మహిళలకు ఉచిత బస్సు పథకం అమలు చేస్తామని ఎన్నికల్లో టిడిపి కూటమి నేతలు ఇచ్చిన హామీ మాటలకే పరిమితమైంది. 18 - 59 సంవత్సరాల మధ్య వయస్సున్న మహిళలకు ఆడబిడ్డ నిధి పథకం ద్వారా నెలకు రూ.1500 ఇస్తామన్న హామీని తుంగలో తొక్కింది. ఈపథకాలకు తాజా బడ్జెట్లో ఎటువంటి కేటాయింపులు చేయకుండా మహిళలకు శఠగోపం పెట్టింది. ఈ వాస్తవాలను వివరించి ప్రజలను పోరాటాలకు సన్నద్ధం చేసేందుకు మార్చి ఎనిమిదో తేదీ మహిళా దినోత్సవం నుంచి ఈ నెల 28వ తేదీ ఉగాది వరకు ప్రజా చైతన్య యాత్రలు నిర్వహించాలని సిపిఎం నిర్ణయించింది. దీనిలో భాగంగా ఆ పార్టీ ఆధ్వర్యంలో కృష్ణాజిల్లాలోని అన్ని గ్రామాలు, పట్టణాల్లో గ్రూపు సమావేశాలు, పాదయాత్రలు నిర్వహించనున్నారు. ప్రభుత్వ హామీల అమలుతోపాటు స్థానిక సమస్యలను గుర్తించి వాటిని ప్రభుత్వ దృష్టికి తీసుకురానుంది.

కృష్ణాజిల్లాలో 15,40,356 మంది ఓటర్లున్నారు. 7,46,385 మంది పురుషులు, 7,93,916 మంది మహిళలున్నారు. మొత్తం ఓటర్లలో మహిళా ఓటర్లే అధికం. 18 - 59 సంవత్సరాల మధ్య ఉన్న మహిళలు 6,45,271 మంది ఉన్నారు. సార్వత్రిక ఎన్నికల్లో కూటమి నేతలు ఇచ్చిన మహిళలకు ఉచిత బస్సు, ఆడబిడ్డ నిధి పథకాల హామీలు ప్రభావం చూపాయి. మచిలీపట్నం పార్లమెంట్‌తోపాటు ఏడు అసెంబ్లీ స్థానాల్లోనూ కూటమి అభ్యర్థులు భారీ మెజార్టీతో విజయం సాధించారు. అయితే అధికారంలోకి వచ్చి ఎనిమిది నెలలైనా ఈ హామీలు అచరణకు నోచుకోలేదు. అన్నదాత సుఖీభవ, తల్లికి వందనం పథకాలను గత ఆర్థిక సంవత్సరంలో లబ్ధిదారులకు ఇవ్వలేదు. ఈ పథకాలు పూర్తి స్థాయిలో అమలుకు తాజా బడ్జెట్‌లోనూ నిధులు కేటాయించలేదు. జిల్లా కేంద్రం మచిలీపట్నం నగరపాలక సంస్థ, ఉయ్యూరు నగర పంచాయతీల్లో నిర్మించిన టిడ్కో గృహాలను లబ్ధిదారులకు అందించడంలో తీవ్ర కాలయాపన జరుగుతోంది. గత ప్రభుత్వ హయాంలో పంపిణీ అయిన జగనన్న కాలనీల లే అవుట్లలో మౌలిక వసతులు లేక లబ్ధిదారులు అవస్థలు పడుతున్నారు. ఇల్లు నిర్మించుకోలేని లబ్ధిదారులకు కేటాయించిన స్థలాలను ఇటీవల ప్రభుత్వం రద్దు చేసింది. తాజాగా ఇంటి స్థలాలు మంజూరు చేస్తామని కూటమి ప్రభుత్వం ప్రకటించింది. నాగాయలంక, అవనిగడ్డ, కోడూరు, మచిలీపట్నం, బంటుమిల్లి, కృత్తివెన్ను తదితర సముద్ర తీర మండలాల్లోనూ, ఆక్వా సాగు విస్తరించిన నందివాడ, బాపులపాడు మండలాల్లో అత్యధిక గ్రామాల్లోని ప్రజలు వేసవితో తాగునీటి ఎద్దడిని ఎదుర్కొంటున్నారు. సిపిఎం ప్రజా చైతన్య యాత్రల్లో క్షేత్రస్థాయిలో ఈ సమస్యలను గుర్తించి ప్రభుత్వం దృష్టికి తీసుకురానున్నారు.

పేదరిక నిర్మూలనకు పీ4 పునాది : కలెక్టర్

ప్రజాశక్తి - విజయవాడ : స్వర్ణాంధ్రఏ2047 విజన్ డాక్యుమెంట్‌లోని పది సూత్రాల్లో మొదటి సూత్రమైన శూన్య పేదరికం లక్ష్యంగా రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా పబ్లిక్, ప్రైవేట్, పీపుల్ పార్టనర్‌షిప్ (పీ4) విధానానికి ఉగాది నుంచి శ్రీకారంచుట్టనున్న నేపథ్యంలో ఈ నెల 8వ తేదీ నుంచి 18వ తేదీ వరకు గ్రామ, వార్డు సచివాలయ సిబ్బంది ద్వారా ప్రత్యేక సర్వే జరుగుతుందని జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ తెలిపారు. శుక్రవారం కలెక్టర్ లక్ష్మీశ.. కలెక్టరేట్ నుంచి పీ4 సర్వేపై వర్చువల్‌గా వర్క్‌షాప్ నిర్వహించారు.



మహిళా దినోత్సవ ప్రత్యేకం 4, 5 పేజీల్లో

జనార్ధన్ మృతికి సిపిఎం నేతల సంతాపం

ప్రజాశక్తి - కృష్ణా ప్రతినిధి : ఇన్సూరెన్స్ ఎంప్లాయీస్ యూనియన్ సీనియర్ నాయకులు, నవ తెలంగాణా పత్రిక సంపాదకులు సుధాభాస్కర్ తండ్రి రూపనగుంట జనార్ధన్ మృతికి సిపిఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు వై.వెంకటేశ్వరరావు, కృష్ణాజిల్లా కార్యదర్శి వై.నరసింహారావు సంతాపం తెలిపారు. అనారోగ్యం కారణంగా హైదరాబాద్‌లోని తన స్వగృహంలో శుక్రవారం తెల్లవారుజామున ఆయన తుదిశ్వాస విడిచారు. జనార్ధన్ బీమా ఉద్యోగుల సంఘ: నాయకునిగా, ఉద్యోగ విరమణ అనంతరం పెన్షనర్ల సంఘంగా నాయకులుగా వివిధ బాధ్యతలు నిర్వర్తించారని వారు గుర్తుచేశారు. సుదీర్ఘకాలం సిపిఎం సభ్యులుగానూ ఉన్నారని తెలిపారు. కుటుంబ సభ్యులకు సానుభూతి తెలియజేశారు.

ఎంపికి ఇపిఎస్ - 95 పెన్షనర్ల వినతి

ప్రజాశక్తి-విజయవాడ : పబ్లిక్, ప్రైవేట్ సెక్టార్లలో పనిచేసి రిటైర్డ్ అయిన ఈ.పి.ఎస్.95 పెన్షనర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యాన ఎంపి కేశినేని శివనాథ్ (చిన్ని)కు శుక్రవారం వినతిపత్రం అందించారు. కోషియారి కమిటీ సిఫార్స్ ప్రకారం ఇప్పటి కాలానికి అనుగుణంగా కనీస ఫించన్ రూ.7,500 తోపాటు కరువుభత్యం కలిపి ఇచ్చే అంశం పార్లమెంట్‌లో ప్రస్తావించాలని కోరారు. ఈ కార్యక్రమంలో అసోసియేషన్ నాయకులు ఎల్.మురళీ కష్ణ, కె.సాంబశిరావు, కొల్లిపర శ్రీనివాసరావు పాల్గొన్నారు.

యునైటెడ్ ఫోరం ఆఫ్ బ్యాంక్ యూనియన్స్ ఆధ్వర్యాన

ఉద్యోగులు, అధికారుల ధర్నా

ప్రజాశక్తి - విజయవాడ : యునైటెడ్ ఫోరం ఆఫ్ బ్యాంక్ యూనియన్స్ పిలుపు మేరకు ఈనెల 24, 25 తేదీల్లో జరిగే సమ్మెలో భాగంగా శుక్రవారం విజయవాడ గాంధీనగర్ స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా బ్రాంచ్‌లో బ్యాంక్ సిబ్బంది ధర్నా నిర్వహించారు. బ్యాంకుల్లో శాశ్వత పనులను ప్రైవేట్ సంస్థలకు అప్పగించడాన్ని, బ్యాంకింగ్ రంగంలో అన్యాయమైన పద్ధతులను ప్రవేశ పెట్టడాన్ని నిరసిస్తూ యునైటెడ్ ఫోరం ఆఫ్ బ్యాంక్ యూనియన్స్ ఆధ్వర్యాన ఉద్యోగులు, అధికారులు ఈ ధర్నా చేపట్టారు. ధర్నాలో పలు సంఘాల నేతలు మాట్లాడుతూ అన్ని బ్యాంకుల్లో రిక్రూట్‌మెంట్లు చేపట్టాలని, తాత్కాలిక ఉద్యోగులను క్రమబద్ధీకరించాలని, బ్యాంకింగ్ రంగంలో ఐదు రోజుల పని విధానాన్ని ప్రవేశపెట్టాలని డిమాండ్ చేశారు. బ్యాంకు ఉద్యోగులు, అధికారుల తరపున బోర్డు ఆఫ్ డైరెక్టర్‌ను నియమించాలని, 12వ వేతన సవరణ ఒప్పందంలో మిగిలిన సమస్యలను పరిష్కరించాలని, కేంద్ర ప్రభుత్వ ఉద్యోగులకు ప్రవేశపెట్టిన గ్రాడ్యుటీ సీలింగ్‌ను (రూ.25 లక్షల) బ్యాంకు ఉద్యోగులకు కూడా వర్తింప చేయాలని, దీనికి ఆదాయపు పన్ను మినహాయించాలని కోరారు. సిబ్బంది సంక్షేమ ప్రయోజనాలపై ఆదాయపు పన్ను మినహాయించాలని, ఐడిబిఐలో 51 శాతం ఈక్విటీ మూలధనం ఉంచాలని డిమాండ్ చేశారు. అసాంఘిక శక్తుల దాడుల నుండి బ్యాంకు ఉద్యోగులు, అధికారులకు రక్షణ కల్పించాలని కోరారు. ఈ కార్యక్రమంలో రఘురాం (ఎన్ఒబిడబ్ల్యు), హేమారెడ్డి (ఎన్‌సిబిఇ), చెన్నయ్య (పిఎన్‌బి వర్కింగ్ ప్రెసిడెంట్), డి శ్రీనివాస్ (అధ్యక్షులు), అజయ్, రమణ (బెఫి), బాషా (ఎఐబిఒసి), దుర్గా ప్రసాద్ (ఎస్‌బిఐఒఎ), కె శ్రీనివాస్ (ఐఒబి), విఎస్ఎస్‌వి నారాయణ (ఎస్‌బిఐ), విఎస్ఆర్ శేఖర్ (ఎస్‌బిఐ) మాట్లాడారు. ఈ కార్యక్రమంలో పెద్దఎత్తున ఉద్యోగులు, అధికారులు పాల్గొన్నారు.

విజయవాడ గాంధీనగర్ ఎస్‌బిఐ బ్రాంచ్ వద్ద ధర్నా చేస్తున్న ఉద్యోగులు, అధికారులు

IN THE COURT OF THE VI ADDITIONAL DISTRICT JUDGE:: KRISHNA :: MACHILIPATNAM
M.V.O.P. NO. 72 / 2024

Between:
Boddu Komali & another
.... Petitioners / Claimants
AND
Pelluri Suresh & 3 others
.... Respondents

To:
R2) Seru Santhosh, S/o. Prasad, Hindu, Aged about 39 years, Owner of Bolero Vehicle AP.39 UF 5053, R/o. D.No. 1/73, Kothapetapallem, Pallethummalapalem Village, Machilipatnam Mandal, Krishna District, Andhra Pradesh, JCJC Machili patnam.

పై నెంబరు గల M.V.O.P. నందు 2వ రెస్పాండెంట్ అయిన మీకు నోటీసు అమలు నిమిత్తం ది: 24.03.2025 వ తేదీకి వాయిదా అయిఉన్నది. కావున సదరు వాయిదా తేదీన మీరు స్వయంగా కానీ మీ తరుపు న్యాయవాది గారి ద్వారా కానీ పై శ్రీకోర్టు వారి ఎదుట ఉదయం 10.30 ని॥ లకు హాజరుఅయి ఆక్షేపణలు ఏమైనా ఉన్నఎడల తెలుపుకొనవలెను. లేని ఎడల పరోక్షముగా మీకు వ్యతిరేకముగా తీర్మానించబడును.

(శ్రీ కోర్టు వారి ఉత్తర్వుల ప్రకారం)
వాయిదా తేదీ : 24.03.2025

మచిలీపట్నం,
తేది:06.03.2025.

జి.వి.రమణ
న్యాయవాది, మచిలీపట్నం
సెల్: 9393778888.

BEFORE THE ARBITRATOR FOR CENTRAL CHENNAI CHIT FUND CASES COURT, INTEGRATED OFFICE COMPLEX FOR COMMERCIAL TAX AND REGISTRATION DEPARTMENT, GROUND FLOOR, VETERINARY HOSPITAL CAMPUS, ANNA SALAI, NANDANAM, CHENNAI-600 035.
ARC.No. 268/2024

Sree Gokulam Chit & Finance Company (P) Ltd., No.49, Arcot Road, Kodambakkam, Chennai - 24.
...Disputant

VERSUS

MANDURI MADHU BABU & Another
1. Manduri Madhu Babu, S/o.Prakash Rao, Flat No: 514, P Block, 5th Floor, Iswarya Grand Residency, Ibrahim Patnam, Vijayawada-521456.
2. Manduri Lakshmi, W/o.Manduri Madhu Babu, Flat No: 514, P Block, 5th Floor, Iswarya Grand Residency, Ibrahim Patnam, Vijayawada-521456.
...Opponents

Take Notice that the above Arbitration case filed by Disputant Company for the recovery of Rs. 11,40,071/- together with further interest and case is posted on 13/03/2025. Therefore you are requested to appear before the learned Arbitrator for Chit Fund Cases, Central Chennai, Chennai- 35 on 13/03/2025 at 11 A.M in person, failing which the above case will be heard and decided Exparte.

P. KARTHIKA, BA., LLB..
ADVOCATE

గ్రామ పంచాయితీ కార్యాలయం-సంగమేశ్వరం

నాగాయలంక మండలం

టెండరు ప్రకటన

ఆర్.ఓ.సి.నెం. నిల్/2025 — **తేది: 07-03-2025**

కృష్ణా జిల్లా, నాగాయలంక మండలం, సంగమేశ్వరం గ్రామ పంచాయితీ నందు 2025-26 సం॥మునకు గాను కాంట్రాక్టు పద్ధతిపై ఈ క్రింది తెల్పిన పనులు చేయుటకు గాను ది. 12-03-2025 తేది ఉదయం గం. 11-00 ని॥కు గ్రామ పంచాయితీ కార్యాలయంలో సీల్డు వేసిన టెండర్లు స్వీకరించబడును. స్వీకరించిన టెండర్లు అదేరోజు మధ్యాహ్నం గం. 1-00 ని॥లకు టెండరు దారుల సమక్షంలో టెండర్లు తెరువబడును. మిగిలిన విషయాలు కార్యాలయం పనిచేయు వేళల్లో అడిగి తెలుసుకొనవచ్చును.

వ.నెం.	పని వివరము	టెండరు కాలపరిమితి	ధరావత్తు
1.	పారిశుధ్యపనుల నిర్వహణ మరియు కార్యాలయ పనుల నిర్వాహణ	ది.1-4-2025 నుండి 31-3-2026 వరకు	రూ.1000/- లేదా హామీపత్రం
2.	వీధి దీపాల రిపేరు పనుల నిర్వాహణ	-డిటో-	-డిటో-

నోట్: 1. గతంలో గ్రామ పంచాయితీలో పనిచేసిన వారికి ప్రాధాన్యత ఇవ్వబడును. 2. గ్రామ పంచాయితీ నిధుల నిల్వలను బట్టి చెల్లింపులు చేయబడును. 3. టెండర్లు నిర్వహించుటకు లేదా రద్దు చేయుటకు గ్రామ పంచాయితీ వారికి పూర్తి అధికారము కలదు. 4. పైన తెలిపిన పనులు కాకుండా పంచాయతీకి సంబంధించిన ఇతర పనులు చేయుటకు అంగీకారం తెలుపవలెను.

సం॥ నల్లూరి సాయికృష్ణ
పంచాయితీ కార్యదర్శి
గ్రామపంచాయితీ, సంగమేశ్వరం

గ్రామ పంచాయితీ కార్యాలయం-చోడవరం

నాగాయలంక మండలం

టెండరు ప్రకటన

ఆర్.ఓ.సి.నెం. నిల్/2025 — **తేది: 07-03-2025**

కృష్ణా జిల్లా, నాగాయలంక మండలం, చోడవరం గ్రామ పంచాయితీ నందు 2025-26 సం॥మునకు గాను కాంట్రాక్టు పద్ధతిపై ఈ క్రింది తెల్పిన పనులు చేయుటకు గాను ది. 12-03-2025 తేది ఉదయం గం. 11-00 ని॥కు గ్రామ పంచాయితీ కార్యాలయంలో సీల్డు వేసిన టెండర్లు స్వీకరించబడును. స్వీకరించిన టెండర్లు అదేరోజు మధ్యాహ్నం గం. 1-00 ని॥లకు టెండరు దారుల సమక్షంలో టెండర్లు తెరువబడును. మిగిలిన విషయాలు కార్యాలయం పనిచేయు వేళల్లో అడిగి తెలుసుకొనవచ్చును.

వ.నెం.	పని వివరము	టెండరు కాలపరిమితి	ధరావత్తు
1.	ట్యాంకు ఆపరేటర్ పనులు నిర్వహణ మరియు కార్యాలయ పనుల నిర్వాహణ	ది.1-4-2025 నుండి 31-3-2026 వరకు	రూ.1000/- లేదా హామీపత్రం
2.	వీధి దీపాల రిపేరు పనుల నిర్వాహణ	-డిటో-	-డిటో-

నోట్: 1. గతంలో గ్రామ పంచాయితీలో పనిచేసిన వారికి ప్రాధాన్యత ఇవ్వబడును. 2. గ్రామ పంచాయితీ నిధుల నిల్వలను బట్టి చెల్లింపులు చేయబడును. 3. టెండర్లు నిర్వహించుటకు లేదా రద్దు చేయుటకు గ్రామ పంచాయితీ వారికి పూర్తి అధికారము కలదు. 4. పైన తెలిపిన పనులు కాకుండా పంచాయతీకి సంబంధించిన ఇతర పనులు చేయుటకు అంగీకారం తెలుపవలెను.

సం॥ గవిని విజయకృష్ణ
పంచాయితీ కార్యదర్శి
గ్రామపంచాయితీ, చోడవరం

OFFICE OF THE EXECUTIVE ENGINEER AP EDUCATION & WELFARE INFRASTRUCTURE DEVELOPMENT CORPORATION KRISHNA, MACHILIPATNAM.

'E' Procurement Short Tender Notice

Short Tender Notice.No.08/DB/EE/APEWIDC/2024-25, Dated 07.03.2025.

Tenders are invited for Strength of Infrastructure Facilities to PVCM ZPH School Work of 1 No. (**Vide NIT. Nos. 82**) of APEWIDC., Division in Krishna District on e-procurement platform of Government of Andhra Pradesh. Further Details are can be viewed 'E' procurement market place i.e., **www.apeprocurement.gov.in.**

Bid Document Downloading Start Date from	: 10.03.2025.
Bid Document Downloading End Date	: 17.03.2025 up to 3.00 PM.
Bid Submission Closing Date	: 17.03.2025 up to 4.00 PM.
Bid Opening Date	: 17.03.2025 @ 5.00 PM.

Sd/- Executive Engineer,
APEWIDC, Krishna,
Machilipatnam.

దస్తావేజులు పోయినవి

ఈ దిగువ చిరునామాదారునికి చెందిన రిజిష్టర్ విక్రయ దస్తావేజులు నెం. 5677/2016 ఆఫ్ ఎస్.ఆర్.ఓ. గన్నవరం, తేది : 21-7-2016 మరియు 5678/2016 ఆఫ్ ఎస్.ఆర్.ఓ. గన్నవరం తేది : 21-7-2016 గా గల ఒరిజినల్ దస్తావేజులు ది. 4-3-2025వ తేదీన ఈ దిగువ చిరునామాదారు ఒంగోలు వెళ్ళుటకుగాను విజయవాడ రైల్వేస్టేషన్‌లో గల 1వ నెంబర్ ప్లాట్‌ఫారంపై ఉదయం 10 గం.లకు వేచివుండగా టాయిలెట్ అవసరం నిమిత్తం తన చేతిలోని పై ఒరిజినల్ దస్తావేజులు మరియు వాటి లింక్ డాక్యుమెంట్లు జిరాక్స్ కాపీలు గల కవర్‌ను బెంచిపై వుంచి కాలకృత్యాలు తీర్చుకొని చూడగా సదరు కవర్ కనిపించలేదు. ఎంత వెదికినా దొరకనందున ఈ రోజు ఈ ప్రకటన ద్వారా ప్రజలకు విజ్ఞప్తి చేయునది ఏమనగా, ఎవరికైనా పైన తెలిపిన ఒరిజినల్ దస్తావేజులు వగైరా కాగితాలు గల కవర్ దొరికినట్లయితే ఈక్రింది అడ్రస్‌కు తెలియపరచగలరు.

చిరునామాదారు అడ్రస్ :
గొంది శివ కోటేశ్వరరావు,
తండ్రి : (లేట్) గొంది వెంకటేశ్వరరావు,
డోర్‌నెం. 5-57/1, బుద్ధవరం శివారు,
దావాజీగూడెం, గన్నవరం మండలం, కృష్ణాజిల్లా.

మహారాజశ్రీ నందిగామ 16వ అదనపు జిల్లా జడ్జి వారి కోర్టులో,
ఐ.ఏ. నెం.104/2022 ఇన్ ఓ.యస్. నెం.1/2014

జంగాల అనంతరాములు (10వ ప్రతివాది)...పిటిషనర్
మరియు
గాలం వరలక్ష్మి & 14 మంది ఇతరులు...రెస్పాడెంట్స్

టు :
15వ రెస్పాడెంటు :
పోటు రాధిక, భర్త : మల్లేశ్వరరావు,
డోరు నెం.1-510, యాదవబజారు, దొండపాడు గ్రామం, మేళ్ళచెర్వు మండలం, సూర్యాపేట జిల్లా,

పై నెంబరు పీటిషన్ లోని పిటిషనర్ లేట్ గాలం సుబ్బయ్య గారి తాలూకు అయిదు ఐటముల ఆస్తులను అయిదు వాటాలు గా విభజించి ఒక వాటాను తనకు ప్రత్యేక స్వాధీనము చేయించవలసినదిగా పై నెంబరు ఫైనల్ డిక్రి పిటిషన్ ధాఖలు చేసినందున సదరు పిటిషన్‌లో 15వ రెస్పాడెంటు అయిన మీ హాజరు నిమిత్తము ది. 11-3-2025 వ తేదీన వాయిదా కలదు. కనుక మీకు ఏమైనా అభ్యంతరములు ఉన్న యెడల సదరు తేదీన ఉదయం గం. 10-30 లకు పై కోర్టు వారి ఎదుట స్వయముగా గాని, వకీలు ద్వారా గాని హాజరై తెలుపుకొనవచ్చును. లేని యెడల పరోక్షమందు తీర్మానించబడును.

// శ్రీ కోర్టు వారి అనుమతిన //

కె.వి.సుబ్బారావు,
పిటిషనర్ న్యాయవాది,
నందిగామ, యన్.టి.ఆర్ జిల్లా.
సెల్ : 9440014934

గ్రామపంచాయతీ కార్యాలయం, వెలివోలు

టెండరు ప్రకటన

ఆర్.సి. నెం. 5/2025 — **తేది : 7-3-2025**

చల్లపల్లి మండలం, వెలివోలు గ్రామపంచాయతీకి 2025-26 సం॥నకు ఈ దిగువ తెలిపిన షెడ్యూలు దాఖలా పనులు నిర్వహించుటకు గాను కాంట్రాక్టు లేబరు పద్ధతిపై చేయుటకు గానూ సీల్డు టెండర్లు ది. 15-3-2025 తేదీ శనివారం ఉదయం 10-30 గం.ల నుండి 11-30 గం.ల వరకు పంచాయతీ కార్యదర్శి వారిచేగానీ లేక వారి అనుమతి పొందిన వారిచేగానీ సీల్డు టెండర్లు స్వీకరించబడి అదేరోజు మధ్యాహ్నం 3-00 గం.ల కు హాజరై వున్న టెండరుదారుల సమక్షంలో టెండర్లు తెరువబడును. టెండరు దాఖలు చేయువారు ది. 14-3-2025వ తేదీ శుక్రవారం ఉదయం 10-30 గం.ల నుండి సాయంత్రం 5-00 గం.ల లోపు మాత్రమే టెండరు షెడ్యూలు తీసుకోవలెను. పంచాయతీ వారిచే జారీ చేయబడి షెడ్యూలుకు రూ.100 లు చెల్లించి మాత్రమే టెం7ర్లు దాఖలు చేయవలెను. మరియు షెడ్యూలు దాఖలా తెలియపరచిన డిపాజిట్ చెల్లించి టెండరు షరతులు, ఇతర వివరాలు కార్యాలయం పనిచేయు వేళల యందు తెలుసుకొన వచ్చును.

వ.నెం.	పనివివరము	కాలము	ధరావత్తు
1.	మంచినీటి సరఫరా పనులు నిర్వహించుటకు 1 వ్యక్తి	ది.1-4-2025 నుండి 31-3-2026 వరకు	1000/-

నోట్ : 1) పంచాయతీ నియమ నిబంధనలకు లోబడి పనిచేయవలెను.
2) పంచాయతీ నిధుల నిల్వలను బట్టి పేమెంట్ చేయబడును.

కె.ద్రాక్షాయణి,
పంచాయతీ కార్యదర్శి,
వెలివోలు గ్రామపంచాయతీ.

గ్రామపంచాయతీ కార్యాలయం, మాజేరు

టెండరు ప్రకటన

ఆర్.సి. నెం. 4/2025 — **తేది : 8-3-2025**

చల్లపల్లి మండలం, మాజేరు గ్రామపంచాయతీకి ఈ దిగువ తెలిపిన షెడ్యూలు దాఖలా పనులు రోజువారీ వేతనంపై కాంట్రాక్టు పద్ధతిపై ది. 1-4-2025 నుండి 31-3-2026 వరకు ఒక సంవత్సర కాలం పనిచేయుటకు అర్హులైన వారి నుండి సీల్డు టెండర్లు కోరబడుచున్నవి. సదరు టెండరల్రను ది. 15-3-2025వ తేదీ ఉదయం 10-00 గం.ల నుండి మధ్యాహ్నం 1-00 గంట వరకు గ్రామపంచాయతీ కార్యాలయం వద్ద కార్యదర్శి వారిచే గానీ, లేక వారి అనుమతి పొందిన వారిచేగానీ టెండర్లు స్వీకరించబడును. టెండర్లు నిర్ణీత ధరావత్తు చెల్లించి రశీదును టెండరుకు జతపర్చవలెను. వచ్చిన టెండర్లు అదేరోజు మధ్యాహ్నం 1-30 గం.లకు టెండరుదారుల సమక్షంలో తెరువబడును. ఇతర వివరములకు గ్రామపంచాయతీ కార్యాలయం పనిచేయు వేళల యందు తెలుసుకొనవచ్చును.

టెండరు షెడ్యూలు

వ.నెం.	పనివివరము	కావల్సిన పోస్టులు	ధరావత్తు
1.	మాజేరు గ్రామపంచాయతీకి పిడబ్ల్యుఎస్ ఆపరేటర్లు 1) కొత్తమాజేరు 2) పాతమాజేరు 3) పచ్చువారిలంక	3	ఒక్కొక్కరికి రూ.1000/-
2.	మాజేరు గ్రామపంచాయతీ నందు వీధి దీపాల నిర్వహణ	1	రూ.1000/-
3.	పారిశుధ్య పనులు నిర్వహణకు	2	రూ.1000/-

నోట్ : 1) టెండరుదారులకు గ్రామపంచాయతీ నిధుల నిల్వలను బట్టి చెల్లించబడును.

పి.రాంబాబు,
పంచాయతీ కార్యదర్శి (ఇన్‌ఛార్జి),
గ్రామపంచాయతీ, మాజేరు.

మచిలీపట్నంలో మాట్లాడుతున్న ఐసిడిఎస్ పిడి ఎం.ఎన్ రాణి

పమిడిముక్కల మండలంలో...

మహిళలు అన్ని రంగాల్లో ముందుండాలి

• మహిళా దినోత్సవ వేడుకల్లో వక్తలు

ప్రజాశక్తి-గుడ్లవల్లేరు : మహిళలు ఆత్మ విశ్వాసంతో ముందుకు సాగాలని ఐఎంఐఎస్ మేనేజింగ్ డైరెక్టర్ డాక్టర్ నాగలక్ష్మి అన్నారు. ఫార్మసీ కళాశాలలో అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకొని స్థానిక వివి ఇన్స్టిట్యూట్ ఆఫ్ ఫార్మసిటికల్ సైన్సెస్ కళాశాలలో అంతర్జాతీయ మహిళా దినోత్సవం కార్యక్రమాన్ని శుక్రవారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా వి నాగలక్ష్మి హాజరయ్యారు. మహిళ దినోత్సవం పురస్కరించుకొని కళాశాల అధ్యాపకులు డాక్టర్ ఏ సాయి దాత్రి,కే పరిమళ సత్కరించారు. చివరిగా ముఖ్య అతిధిని మెమెంటో. బహుకరించి సత్కరించారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ ఏ లక్ష్మణరావు, ఉమెన్ ఎంపవర్మెంట్ అండ్ గ్రీవెన్స్ సెల్. ఉమెన్ ఎంపవర్మెంట్ అండ్ గ్రీవెన్స్ సెల్ చైర్ పర్సన్. కే పరిమళ. అధ్యాపకులు పాల్గొన్నారు.

మహిళా సాధికారత సాధనలో అంగన్వాడీలు ముఖ్యపాత్ర పోషించాలి : ఐసిడిఎస్, పిడి

ప్రజాశక్తి కలక్టరేట్ (కృష్ణా) : మహిళా సాధికారత సాధనలో అంగన్వాడీలు ముఖ్యపాత్ర పోషించాలని ఐసిడిఎస్ పిడి ఎం.ఎన్ రాణి సూచించారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవ వారోత్సవాల్లో బాగంగా ఐసిడిఎస్ ఆధ్వర్యంలో స్థానిక ప్రైవేట్ ఫంక్షన్ హాల్లో అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఐసిడిఎస్ పిడి మాట్లాడుతూ నేటికీ అనేక చోట్ల అనేక రూపాల్లో మహిళల పట్ల వివక్ష కొనసాగుతుందన్నారు.అలాగే కడుపులో ఉన్నప్పటి నుండే కొంత మంది ఆడ పిల్లల పట్ల వివక్ష చూపించడం జరుగుతుందని వీటిని అరికట్టినప్పుడే మహిళా సాధికారిత సాధన సాధ్య పడుతుందని కాబట్టి అంగన్వాడీలు ఆ దిశగా ముఖ్య భూమిక పోషించాలన్నారు. మచిలీపట్నం సిడీపీఓ కె.గ్లోరి అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో ఎన్ జి ఓ,జి. ప్రశాంతి, సైకాలజీస్టు డాక్టర్ అనంత కుమార్, సీడీపీఓ, ఎం పద్మావతి తదితరులు పాల్గొన్నారు. అనంతరం వారోత్సవాల సందర్భంగా నిర్వహించిన పలు రకాల పోటీలలో ఉత్తమ ప్రతిభ కనబరచిన అంగన్వాడీలకు ప్రశంస పత్రాలు అందజేశారు.

నోబుల్ కళాశాలలో అంతర్జాతీయ దినోత్సవం

ప్రజాశక్తి-మచిలీపట్నం రూరల్ : నోబుల్ కళాశాలలో అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని కళాశాల స్త్రీ సాధికారిత విభాగం ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. కళాశాల ప్రిన్సిపాల్ డా. ఎస్. జె. ఎర్నెస్ట్ అధ్యక్షతలో జరిగిన ఈ ఉత్సవంలో స్థానిక లేడియాంపిల్ కళాశాల ప్రిన్సిపాల్ సుందర లక్ష్మి, పామర్రు గవర్నమెంట్ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ అరుణ ప్రభ ముఖ్య అతిథులుగా వ్యవహరించారు. ఈ సందర్భంగా సుందర లక్ష్మి మాట్లాడుతూ విద్యార్థినులు తమ తల్లిదండ్రుల ఆశయాలకు అనుగుణంగా మంచి నడవడికతో, మంచి ఉద్యేశ్యాలతో అభివద్ధి చెందాలని అన్నారు. హమ్ హంగే కామ్ యాబ్ అనే పాటను స్త్రీలందరు ముఖ్య అతిథులతో సహా కలిసి పాడారు. **ప్రజాశక్తి-ఉయ్యూరు** : మహిళా సాధికారత, స్వేచ్ఛ, సమానత్వం సమాజంలో మహిళలకు గౌరవం తెచ్చిపెడుతుందని ఎంపీడీవో జిఎస్వి శేషగిరిరావు అన్నారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా శుక్రవారం మండల కార్యాలయంలో ఆయన మాట్లాడారు. మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకొని సంబంధిత శాఖల మహిళా ఉద్యోగులను సన్మానించి గౌరవ సూచకంగా అభినందించారు. ఏ ఎస్ ఓ కె. సుధా పద్మజ, వెలుగు సిసి మణి, ఏఎన్ఎం బేబీ శ్రీలక్ష్మి, వెల్ఫేర్ అసిస్టెంట్ షేక్ పర్వీన్ పాల్గొన్నారు. **ప్రజాశక్తి-బంటుమిల్లి** : స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో మహిళా దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. సెమినార్ హాల్లో ప్రిన్సిపాల్ జగన్మోహనరావు అధ్యక్షతన నిర్వహించిన ఈ కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ మహిళలను గౌరవించడం సామాజిక బాధ్యతగా పరిగణించాలని, సమాజంలో విలువైన వ్యక్తిత్వానికి ఉదాహరణ వారేనని వివరించారు.అనంతరం కళాశాల వాణిజ్య శాస్త్ర విభాగాధిపతి, ఐక్యు ఏసీ కోఆర్డినేటర్ ఆర్ హిమాలనీదేవి, అధ్యాపకులు జహీదా బేగం, జ్యోత్స్న, సుజాత నాగరత్నలను సత్కరించారు. అనంతరం కళాశాలలో విద్యార్థులకు వ్యాసరచన పోటీలను నిర్వహించారు. వైస్ ప్రిన్సిపల్ బి దేవజయరాజు, కంప్యూటర్ విభాగాధిపతి సత్య రాజేష్, ఆర్థిక శాఖ అధ్యాపకులు చలం ప్రసాదుతో పాటు విద్యార్థులు పాల్గొన్నారు. **ప్రజాశక్తి-పమిడిముక్కల** : మహిళలు అన్ని రంగాలలో మంచి ప్రావీణ్యత సాధించాలని పమిడిముక్కల అంగన్వాడి సూపర్వైజర్ మన్నే ఝాన్సీ రాణి అన్నారు. మండలంలోని కష్ణాపురం అంగన్వాడీ కేంద్రంలో మహిళా దినోత్సవాన్ని జరిపారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మహిళలు తల్లిగా, చెల్లిగా, ఇల్లాలుగా అనేక పాత్రలు పోషించి ఆదర్శప్రాయంగా నిలిస్తున్నారన్నారు. ఈ కార్యక్రమంలో ఆనంద కుమారి, తల్లులు పాల్గొన్నారు.

సిపిఎం అభిమాని మృతి

దేవరపల్లి రుక్మిణ (ఫైల్)

ప్రజాశక్తి-ఉంగుటూరు : మండలంలోని వెన్నూతలకు చెందిన సిపిఎం అభిమాని దేవర పల్లి రుక్మిణీ (83) అనారోగ్యంతో మృతిచెందారు. ఆమె మృతికి సిపిఎం జిల్లా కార్యదర్శి వై నరసింహారావు, కార్యదర్శి వర్గ సభ్యులు టివి లక్ష్మణస్వామి, మండల పార్టీ కార్యదర్శి అజ్మీరా వెంకటేశ్వ రరావు, సీనియర్ నాయకుడు పిల్లి రాజారావు, వెన్నూతల సర్పంచ్ టివి రామ్మోహన్ రావు తదితరులు సంతాపం తెలిపారు. రుక్మిణీ భర్త దేవరపల్లి జగన్మోహన్ రావు యుటిఎఫ్ డివిజన్ నాయకుడిగా, పెన్షనర్స్ అసోసియేషన్ నాయకుడు గా సుదీర్ఘ కాలం పనిచేశారు. నేటికీ జగన్మోహన్‌రావు, తన కుమారుడు సత్యానారాయణ సిపిఎం సభ్యులుగా ఉన్నారు అలాగే మండలంలో, గ్రామంలో జరిగే ప్రతి కార్యక్రమంలో పనిచేస్తూ ఉన్నారు.

డిఎస్‌సిలో ఉచిత శిక్షణకు దరఖాస్తులు ఆహ్వానం

ప్రజాశక్తి కలక్టరేట్ (కృష్ణా) : కృష్ణాజిల్లాలో గల బిసి, ఈ.డబ్ల్యు.యస్. (ఇ.బి.సి.)కు చెందిన అభ్యర్థులకు డియస్‌సి - 2025 రిక్రూట్ మెంట్ పరీక్షలకు ఆన్లైన్లో ఉచిత శిక్షణ ఇచ్చుటకు టెట్ పరీక్షలలో అర్హత పొందిన అభ్యర్థుల నుండి ధరఖాస్తులు స్వీకరిస్తున్నట్లు జిల్లా వెనుకబడిన తరగతుల సంక్షేమం, సాధికారిత అధికారి జి.రమేష్ తెలిపారు.ఆన్లైన్ ద్వారా ఉచిత శిక్షణ పొందగోరు వారు టెట్ అర్హత సాధించిన అభ్యర్థులు మాత్రమే ధరఖాస్తు చేసుకోవడానికి అర్హులన్నారు. బి సి, ఈ డబ్ల్యూ ఎస్ (ఈ బి సీ) కేటగిరీలకు చెందిన అర్హత కలిగిన, ఆసక్తిగల అభ్యర్థులు మాత్రమే దరఖాస్తు చేసుకోవాలన్నారు. అభ్యర్థులు తమ సొంత జిల్లాల్లోనే ధరఖాస్తు చేసుకోవాలని, ధరఖాస్తు చేసుకోను అభ్యర్థులు కుల ధవీకరణ పత్రం, ఆదాయ ధవీకరణ పత్రం, నేటివిటీ సర్టిఫికేట్ మరియు టెట్ పరీక్షలో అర్హత సాధించిన ధ్రువ పత్రములు సమర్పించాలన్నారు. కాబట్టి అర్హత కలిగిన వారు ఈ నెల 10 తేదీ నుండి జిల్లా వెనుకబడిన తరగతుల సంక్షేమం మరియు సాధికారిత అధికారి, కష్ణాజిల్లా, మచిలీపట్నం వారి కార్యాలయంలో ధరఖాస్తులు పొందవచ్చున్నారు.

సరిహద్దు రాళ్లు ధ్వంసంపై ఫిర్యాదు

ప్రజాశక్తి-గన్నవరం : గన్నవరం మండలం బుద్ధవరం పంచాయతీ పరిధిలోని రాజీవ్ కాలనీకి సరిహద్దులో ఎస్‌టిబిఎల్ ఎదుట ఉన్న తమ స్థలములో వేసిన సరిహద్దు రాళ్ళను కొంతమంది గుర్తు తెలియని వ్యక్తులు ధ్వంసం చేయడంపై రైతులు దొండపాటి వెంకటేశ్వరరావు, గుమ్మడి ఉషారాణి లు శుక్రవారం గన్నవరం పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. మండలంలోని గొల్లనపల్లి గ్రామానికి చెందిన దొండపాటి వెంకటేశ్వరరావు ఆర్ఎస్ నెంబర్ 449/2లో 18.48 సెంట్లు స్థలాన్ని 2011లో నర్రా ఝాన్సీ లక్ష్మీ వద్ద కొనుగోలు చేశారు. అదే విధంగా పురుషోత్తపట్నం గ్రామానికి చెందిన గుమ్మడి ఉషా రాణి నర్రా శ్రీనివాసరావు వద్ద 10 సెంట్లు స్థలాన్ని కొనుగోలు చేశారు. వీరిద్దరూ కలిసి ప్రైవేట్ సర్వే ద్వారా సర్వే చేయించుకుని సరిహద్దులో పిల్లర్లు వేశారు. సదరు పిల్లర్లను రాజీవ్ కాలనీకి చెందిన గుర్తు తెలియని వ్యక్తులు గురువారం రాత్రి ధ్వంసం చేశారని రిపోర్టులో పేర్కొన్నారు. దీనిపై విచారణ జరిపించి నిందితులను పట్టుకొని అరెస్టు చేయాలని రైతులు కోరారు.

వైసీపీతో సంబంధం లేదు : ఇదిలా ఉండగా రైతు దొండపాటి వెంకటేశ్వరరావు విలేకరులతో మాట్లాడుతూ తాము వైసిపి పార్టీకి చెందిన వాళ్ళమని, సదరు స్థలాన్ని ఆక్రమించామని దుష్ప్రచారం చేయడానికి తీవ్రంగా ఖండించారు. అలాగే తెలుగుదేశం పార్టీ మండల నాయకులు యనమదల సతీష్, గుమ్మడి వెంకట రామయ్య, ఆయా గ్రామ పార్టీ నాయకులు పలగాని వేణు, మాదల సాంబశివరావు మాట్లాడుతూ.. టిడిపి రైతులకు చెందిన స్థలాలను ఆక్రమించడానికి కొంతమంది ప్రయత్నిస్తున్నారని చెప్పారు. దీని వెనుక వైసిపి కి చెందిన వ్యక్తుల పన్నాగం ఉందనే అనుమానం ఉందన్నారు. ఈ విషయాన్ని ఎమ్మెల్యే యార్లగడ్డ వెంకట్రావు దష్టికి తీసుకువెళ్లి సదరు వ్యక్తులపై కఠిన చర్యలు తీసుకొనేలా చేస్తామని హెచ్చరించారు.

భువనేశ్వరికి స్వాగతం పలుకుతున్న నాయకులు

దత్తత గ్రామాన్ని సందర్శించిన నారా భువనేశ్వరి

ప్రజాశక్తి - పామర్రు(గుడివాడ) : దత్తత గ్రామమైన పామర్రు మండలంలోని కొమర వోలులో శుక్రవారం ఎన్టీఆర్ ట్రస్ట్ ఛైర్మన్, ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు సతీమణి నారా భువనేశ్వరి పర్యటించారు. పామర్రు ఎమ్మెల్యే వర్ల కుమార్‌రాజా, ఎపిఎస్ఆర్‌టిసి ఛైర్మన్ కొనకళ్ల నారాయణరావు, రాష్ట్ర గిడ్డంగుల సంస్థ ఛైర్మన్ రావి వెంకటేశ్వరరావులు నారా భువనేశ్వరికి స్వాగతం పలికారు. అనంతరం భువనేశ్వరి ఎన్టీఆర్, బసవతారకం విగ్రహాలకు నివాళులర్పించి కొమరవోలులోని శివాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు.

10 నుంచి నాగాయలంక-నరసాపురం బస్సు సర్వీస్

ప్రజాశక్తి-అవనిగడ్డ : నాగాయలంక నుండి నరసాపురం వెళ్లే ఎక్స్ప్రెస్ బస్ సర్వీసును తిరిగి సోమవారం నుండి పున ప్రారంభిస్తున్నట్లు డిపో మేనేజర్ కే హనుమంతరావు తెలిపారు. శుక్రవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ గతంలో ఈ సర్వీసును ఆదాయం రాకపోవడం వలన సంవత్సరం నుండి రద్దు చేసినట్లు తెలిపారు. కాగా ఈ ప్రాంత ప్రజల ప్రయాణికుల కోరిక మేరకు తిరిగి పునరుద్ధరించాలని వాడడంతో ఈనెల 10వ తేదీ నుండి గతంలో నడపబడిన విధంగానే నడుపుతున్నట్లు తెలిపారు. ప్రయాణికులు సద్వినియోగం చేసుకోవాలన్నారు.

కూటమి ప్రభుత్వ హామీల అమలుకు

నేటి నుండి ప్రజా చైతన్య యాత్రలు

సిపిఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు వై.వెంకటేశ్వరరావు

ప్రజాశక్తి - ఉయ్యూరు : కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అనుసరిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలతో ప్రజలపై పడుతున్న ప్రభావాన్ని, ప్రతి సచివాలయ పరిధిలో ప్రజల సమస్యలను గుర్తించి వారిని చైతన్యం చేయాలని సిపిఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు వై.వెంకటేశ్వరరావు పిలుపునిచ్చారు. కృష్ణాజిల్లా ఉయ్యూరులోని విజ్ఞాన కేంద్రంలో శుక్రవారం సిపిఎం కష్ణాజిల్లా విస్తత సమావేశం జరిగింది. ఈ సమావేశంలో వెంకటేశ్వరరావు మాట్లాడుతూ రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం ఏర్పడి తొమ్మిది నెలలవుతున్నా సూపర్ సిక్స్ పథకాలు అమలుకు నోచుకోలేదన్నారు. కాంట్రాక్టు, అవుట్ సోర్సింగ్ ఉద్యోగులకు ఉద్యోగ భద్రత కల్పించడంలో రాష్ట్ర ప్రభుత్వం పూర్తిగా విఫలమైందన్నారు. రాష్ట్ర ప్రభుత్వ బడ్జెట్లో సూపర్ సిక్స్ పథకాలు ఎగిరిపోయాయని, తల్లికి వందనం, ఆడబిడ్డల నిధి, ఉచిత బస్సు వంటి ఎన్నో పథకాలకు తిలోదకాలు ఇచ్చారని ఆయన మండిపడ్డారు. గతంలో వైసిపి ప్రభుత్వం కూడా కేంద్రంలో ఉన్న బిజెపి ప్రభుత్వంతో అంటకాగి ప్రజా వ్యతిరేక విధానాలను అవలంభించిందన్నారు. మహిళా దినోత్సవం సందర్భంగా శనివారం నుండి జరిగే సిపిఎం ప్రజా చైతన్య యాత్రలను జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. ప్రజా సమస్యలను గుర్తించి సంబంధిత సచివాలయాల్లో వినతిపత్రాలు సమర్పించి ప్రభుత్వ దష్టికి తేవాలని పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు. కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం మతోన్మాద విధానాలను ప్రజలపై రుద్దుతోందన్నారు. లౌకికవాదాన్ని, రాజ్యాంగాన్ని విస్మరిస్తోందన్నారు. త్రిభాషా సిద్ధాంతాన్ని ముందుకు తెస్తోందన్నారు. వీటిని తిప్పికొట్టేందుకు ఉద్యమాలు చేపట్టాలని పిలుపునిచ్చారు. సిపిఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు కె.శివ నాగేంద్రం అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో పార్టీ జిల్లా కార్యదర్శి వై.నరసింహారావు, జిల్లాలోని మండల కార్యదర్శులు, శాఖా కార్యదర్శులు, ముఖ్యులు, ప్రజా సంఘాల బాధ్యులు పాల్గొన్నారు.

సమావేశంలో మాట్లాడుతున్న సిపిఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు వై.వెంకటేశ్వరరావు, చిత్రంలో కృష్ణాజిల్లా కార్యదర్శి వై.నరసింహారావు, జిల్లా నాయకులు శివనాగేంద్రం

క్రీడా పోటీలు ప్రారంభం

ప్రజాశక్తి-చల్లపల్లి : క్రీడలు విద్యార్థులలో పోటీతత్వాన్ని పెంచుతూ మానసిక ఉ ల్లాసాన్ని కలిగిస్తుందని కృష్ణా జిల్లా పరిషత్ కోప్షన్ సభ్యులు వేమూరి పరిశుద్ధరాజు అన్నారు. శ్రీ మండవ కనకయ్య జిల్లా పరిషత్ హైస్కూల్ క్రీడా ప్రాంగణంలో ఉమ్మడి కృష్ణాజిల్లా అండర్ 16 ఎంపిక సందర్భంగా నిర్వహించిన బాలుర విభాగ పోటీలను శుక్రవారం ప్రారంభించారు, అలాగే బాలికల విభాగం పోటీలను మండల విద్యాశాఖ అధికారి 1 ఎం శివశంకర రావు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఉమ్మడి కష్ణా జిల్లాలోని 37 పాఠశాలల నుంచి వచ్చిన 150 మందికి పైగా పాల్గొన్న క్రీడాకారులను అభినందించారు. ఈ కార్యక్రమంలో ఎంఇఒ-2 కె.శ్రీలక్ష్మి, పాఠశాల ఇంచార్జ్ హెచ్‌ఎం పసుపులేటి శివ కోటేశ్వరరావు, పిడిలు రామారావు పాల్గొన్నారు . ఈ సందర్భంగా నిర్వహించిన సబ్ జూనియర్ బాల బాలికల కబడ్డీ పోటీలు రసవత్తరంగా సాగాయి.

ప్రజాశక్తి
www.prajasakti.com
కృష్ణా ఎన్‌టిఆర్ జిల్లాలు

అంతర్జాతీయ మహిళా దినోత్సవ శుభాకాంక్షలు
యావన్మంది మహిళా సోదరీమణులకు అంతర్జాతీయ మహిళా దినోత్సవ శుభాకాంక్షలు
వి.మణి
ప్రధానోపాధ్యాయురాలు, జెడ్‌పిహెచ్ స్కూల్
పోలుకొండ, నందివాడ మండలం.

మహిళా దినోత్సవ ప్రత్యేకం

శిఖరాలే అధిరోహిస్తూ...

సోయగాల హరివిల్లామె
ముగ్ధ మనోహర ముత్యమామె
అమ్మమ్మతో ఆవకాయ నేర్చె
ఆట పాటతో అందలాలెక్కె
సాంకేతిక విద్య నేర్చె
సాహసాలెన్నో చేసె
పరిశోధనలో పంచకల్యాణిలా
ప్రపంచమంతా తిరిగె
వాహనాలే నడిపేస్తూ
వయ్యారాల రమణిలా
వరుడినే వెదికేవు
పరుగుల రాణిగా
ప్రపంచసుందరిగా
చదరంగ మేధావివై
చదువులన్నీ నీవై
రక్షణలో
శిక్షణలో
శిఖరాలే అధిరోహిస్తూ
విజయవాహినిగా
సమయస్ఫూర్తితో
జీవన సమరాలలో
రుద్రమదేవిగా
జయజయ ధ్వనులతో
జగతినేలేవు
అనుబంధాల అల్లికలో
ఆధ్యాత్మికా లతలతో
ఆప్యాయతా మాలలతో
అమ్మానాన్నలకు భారమవక
స్వతంత్రురాలివై
పరిణయమాడేవు
బాధ్యతల బందీగ
బాలలకు బాటలేస్తూ
వటవ్ర క్షంలా వంశాన్ని
గుప్త సాగరంలా
గుట్టుగా నడిపే
నా ఆంధ్ర ఆడపడుచా
అందుకో అభినందనా వందనాలు

- సామినేని శైలజ,
9985084364

ఆ ఉద్యమ స్ఫూర్తితో ముందుకు

సామాన్య మహిళలు సాధించిన అసామాన్యమైన విజయానికిగుర్తే మార్చి 8. చికాగో నగరంలోని బట్టల కంపెనీలో పనిచేస్తున్న మహిళలు పనిగంటలు తగ్గించాలని, సమాన పనికి సమాన వేతనాలు ఇవ్వాలని, సౌకర్యాలు కల్పించాలని సమ్మె చేశారు. గడ్డకట్టే చలిలో సైతం నెలల తరబడి ఆందోళనలు చేశారు. యాజమాన్యాలు నిర్బంధం ప్రయోగించినా, లాఠీఛార్జీలు చేసినా వెనుదిరగలేదు. వారి సంఘటిత శక్తి ముందు నిర్బంధం నిలువలేకపోయింది. 146 మంది ఈ పోరాటంలో తమ ప్రాణాలను బలిచ్చారు. అరకొర వేతనాలు, పనిగంటలు, నిర్బంధ పని, సౌకర్యాల లేమి, వెట్టిచాకిరీకి వ్యతిరేకంగా జరిగిన మహిళల సంఘటిత పోరాటం ప్రపంచ మహిళల సమస్యలను వెలుగులోకితెచ్చాయి. మహిళలకు ఓటు హక్కు కల్పించాలని జరిగిన పోరాటాలను అనేక మంది మధ్య తరగతి మహిళలు బలపరిచారు. 1910లో జరిగిన 2వ సోషలిస్ట్ మహాసభ మహిళ సమస్యలపై చర్చించి మార్చి 8ని అంతర్జాతీయ మహిళా దినోత్సవంగా జరపాలని నిర్ణయించింది. అయితే మహిళల సమస్యలు నేటికీ కొత్త రూపాల్లోకి మారాయి తప్ప పరిష్కారం కాలేదు. భారత రాజ్యాంగం మహిళలకు సమాన హక్కులు కల్పించినా ఆచరణలో అమలు కాలేదు. పాలక వర్గాలు మహిళలను ఓటు బ్యాంక్‌గా చూస్తున్నాయే తప్ప సమస్యల పరిష్కారానికి పూనుకోవడం లేదు. తత్ఫలితంగా మహిళ మార్కెట్ సరుకుగా మారింది. మీడియాలో వస్తున్న విపరీత ధోరణులు సమాజంపై చెడు ప్రభావాన్ని కలిగించడంతోపాటు స్త్రీలపై హింస, వేధింపులు పెరగడానికి కారణమవుతున్నాయి. అన్ని రంగాల్లో మహిళలు తమశక్తి సామర్థ్యాలను నిరూపించుకుంటూ ముందడుగు వేస్తున్న ఈ కాలంలో కూడా మహిళల పట్ల మనువాద, ఫ్యూడల్ భావాలు పోలేదు. ఇప్పటికీ రెండో శ్రేణి పౌరురాలిగానే మహిళ ఉంది. అణిచివేత ధోరణి కొనసాగుతూనే ఉంది. మహిళ అర్ధరాత్రి ఒంటరిగా వెళ్లగలిగిన నాడే స్వాతంత్ర్యం వచ్చినట్లని మహాత్మా గాంధీ చెప్పిన మాట నేటికీ నినాదానికే పరిమితమైంది. అర్ధరాత్రి కాదు కదా పట్టపగలే స్వేచ్ఛగా రోడ్డుపైకి రావడానికే మహిళ ఆలోచించే పరిస్థితి ఏర్పడింది. సగటు మహిళకు రక్షణే ప్రశ్నార్థకంగా మారింది. ఈ నేపథ్యంలో రక్షణ, కనీస హక్కులను కూడా సర్కారు కల్పించలేకపోతోంది. ఈ అంతర్జాతీయ మహిళా దినోత్సవ స్ఫూర్తితో మహిళలు తమ హక్కుల కోసం మరింత ఉద్యమించాలి. తమ గళానికి పదునుపెట్టాలి.

ఎప్పుడొస్తుందో స్త్రీకి స్వేచ్ఛ !!

జాతి సంస్కృతిని చాటి చెప్పేది స్త్రీ
కమనీయ కావ్యానికి రూపాన్నిచ్చేది స్త్రీ
రసమయరూప నిఘంటువులా నిలిచేది స్త్రీ
మేలుకొలుపుకైనా... మమతల కోవెలకైనా
మూలాధారం స్త్రీ... మూల స్తంభం స్త్రీ

ఆడదైతే మానానికి విలువలేదు
పుట్టిన పసికందు ఆడదైతే ప్రాణానికి రక్షణ లేదు
ఆనాడు భారతదేశంలో పాంచాలికే తప్పలేదు
ఈనాడు భారతావనిలో పుట్టిన పసికందుకీ తప్పట్లేదు
ప్రాణాలకే కాదు... మానాలకి కూడా !
ఇంకా ఎప్పుడొస్తుంది స్త్రీలకు రక్షణ ?
ఎప్పుడు విజృంభిస్తుంది స్త్రీ తన రక్షణకై ?

కాశ్మీర్ నుండి కన్యాకుమారి దాకా
ప్రతినిత్యం ఏదో ఒక సంఘటన... దుర్ఘటన
స్వాతంత్ర్యం వచ్చి ఇన్నేళ్లయినా
అర్ధరాత్రే కాదు పట్టపగలు కూడా
స్త్రీకి కరువైన స్వేచ్ఛా స్వాతంత్ర్యాలు
స్త్రీపై కొనసాగుతున్న పైశాచికత్వాలు
స్త్రీలపై రగులుతున్న రావణకాష్టాలు
స్త్రీజాతిపై జరుగుతున్న అరాచకత్వాలు
ఇంకా ఇలా ఎన్నో ఎన్నెన్నో...

- చిత్రాడ కిషోర్ కుమార్
9866912906

ఆకాంక్ష

చిన్న విత్తనం మొలకై, మొక్కై, మహావృక్షమై
వర్ధిల్లేందుకు దోహదపడే భూమివలె
ఈ మహిలో మగవాని అభ్యున్నతికి అంతగా
ఆధారమైన ఓ మహిళా నీకిదే వందనం అభినందనచందనం.
అందుకే నీవు భూదేవితో సమానం
ఆతనిలోని శిశువుకైనా, పశువుకైనా అక్కర తీర్చేది నీవే.
అమ్మానాన్నలను తోబుట్టువుల నొదిలి
అపరిచితుల ఇంటిలో కోడలివై అడుగెట్టి
కష్టనిష్టూరాలు, సూటిపోటి వ్యాఖ్యలు భరించి
వాళ్లని నీవాళ్లుగ తలంచి జీవనపోరాటంలో
విజయురాలివయ్యే ఓ సహనశీలీ నీకిదే నాఅభిమాన పురస్కారం
పరిపాలనాదక్షతలో, సభానిర్వహణలో, రాజకీయనేతగా,
అంతరిక్షగామిగా, సైంటిస్టుగ, ఉన్నతోద్యోగిగ,
సామాజిక సేవకురాలిగ, శాంతిభద్రతల శాఖాధికారిణిగ,
తుదకు లోకో డ్రైవరు షి ఆటో డ్రైవరు
రంగం ఏదైనా కన్నుగొట్టే మగవారి కన్నుకుట్టేలా
నిరూపించుకున్న నీ కింకా అందులేదు సాధికారత.
ఇంత సున్నితపు, శక్తివంతవు నీకు అందే బహుమతి
గౌరవ మర్యాదల భంగం, బలప్రయోగం.
మారాలీ సమాజ దృక్పథం.
నా తల్లి, అక్క, చెల్లి, సహధర్మచారిణి, స్నేహిత,
నా పుత్రికవై బహు రూపాల భాసిల్లే ఓ మహిళా అందుకో
ఈ మహిళా దినోత్సవ వేళ శుభాకాంక్షలు.

కందికొండ రవికిరణ్
9491298990

ఆమె..ఆకాశంలో సగం

త్యాగానికి సంకేతం అయిన
ఆమె ఆశలకు పరిపక్వతనిద్దాం
ఆమె ఆశయాలను గౌరవిద్దాం
ఆమె ఆలోచనలను స్వీకరిద్దాం
ఆమె అంతరంగానికి విలువిద్దాం
ఆమె అభిరుచులను అభినందిద్దాం
ఆమె గెలుపుకు తోడ్పడదాం
ఆమె విజయాలను ప్రశంసిద్దాం
ఆమె సలహాలను స్వాగతిద్దాం
ఆమె కార్యాచరణలకు అంకురార్పణ చేద్దాం
ఆమె మంచి అడుగులకు తోడై నడుద్దాం
ఆమె సంతోషాలకు అవధులు చెరిపేద్దాం
ఆమె అలసిన మనసుకు స్వాంతననిద్దాం
ఆమె చుట్టూ ఉన్న ఆంక్షలు వలయాన్ని చేదిద్దాం
ఆమెకు స్వేచ్ఛను కల్పిద్దాం
ఆమెకు సమానత్వాన్ని చేకూరుద్దాం
ఆమెకు ప్రశ్నించే ధైర్యాన్నిద్దాం
ఆమెకు వడిదుడుకులలో ఓదార్పునిద్దాం
ఆమెకు అడ్డంకులలో అండగా సాగుదాం
ఆమె సమస్యల పరిష్కారానికి బాటలు వెతుకుదాం
అన్నింటికన్నా విలువైన స్నేహాన్ని , ప్రేమని బహుమతిగా ఇద్దాం
ఈ జగత్తులో 'ఆమెకు' అమూల్యమైన, అపూర్వమైన, సమగ్రమైన, సుస్థిరమైన, స్థానాన్ని ఇచ్చి గౌరవిద్దాం

- పల్లవి కంచి, బెంగళూరు

అన్నింటా 'ఆమె'...



అద్భుత శిల్పం కాదు ఆమె
అందమైన బొమ్మకాదు ఆమె
ప్రకృతి సృష్టి ఆమె
పుట్టెడు దు:ఖంలో ఆమె
పంచభూతాలలో ఆమె
పంజరంలో ఆమె
శ్రమలో ఆమె
సంపదలో ఆమె
న్యాయదేవత ఆమె
అన్యాక్రాంతం ఆమె
అగ్రగణ్యం ఆమె
అట్టడుగున ఆమె
దేవతగా కొలుస్తున్నాం అందుకే
కానీ దాసిగా చూస్తున్నాం ఎందుకో....

చంద్రశ్రీ

ఓ మహిళా నీకు వందనం

ఇంటి పనిలో నువ్వే
వంట పనిలో నువ్వే
వెట్టి చాకిరి చేసే
బతుకు బంధము నువ్వే!

భర్తలోన సగం
బాధ్యతల తీరం
వెనకుండి నడిపిస్తే
ఓటమిక దూరం!

భర్తను ప్రేమించే
పిల్లలను లాలించే
కుటుంబ బాధ్యతలను
సక్రమంగా నిర్వర్తించే!

ఆనందాల రెమ్మ
సంతోషాల కొమ్మ
అవనిలోన నువ్వే
మాతృత్వపు బొమ్మ!

అవని నుండి నువ్వు
అంతరిక్షం దాకా
ప్రతి పనిలో నువ్వే
వెలుగుతున్నావు!

ఓ సభ్య సమాజమా
తలదించుకోకు
మహిళలపై కోరలు చాచి
మానవత్వాన్ని చంపి!

ఎందెందు వెతికినా దొరుకునా నీ అందము!
అపర బ్రహ్మకు నీవే సృష్టికర్తవట!
అవనిలోన నీవు ఆదిపరాశక్తివి!
పురిటి నొప్పులు మోసే పుణ్యమూర్తివి!

ఓ మగువ...
సరిలేరు నీకెవ్వరు ఈ సృష్టిలోన!
తారలా నిలిచావు ఈ జగతిలోన!
ఓ మహిళా నీకు వందనం!
శ్రీ శక్తికి అభివందనం!

- హనుమంతరావు. లింగనబోయిన
గండ్రాయి, జగ్గయ్యపేట మండలం.
ఫోన్ : 9010710201

మహిళలకు మరిన్ని అవకాశాల కల్పన అందరి బాధ్యత

1975లో ఐక్యరాజ్య సమితి, అధికారికంగా మార్చి 8వ తేదీని అంతర్జాతీయ మహిళా దినోత్సవంగా ప్రకటించింది. మహిళా దినోత్సవం... స్త్రీ శక్తిని గుర్తించి, మహిళా సాధికారతను ప్రోత్సహించే ఒక గొప్ప అవకాశం. మహిళల హక్కులను గౌరవించడం, సమానత్వాన్ని పెంపొందించడం, భవిష్యత్తరం స్త్రీలకు మరింతగా అవకాశాలను కల్పించడం మనందరి బాధ్యత. సమాజం అభివృద్ధి చెందాలంటే, మహిళలను గౌరవించడం, వారికి సమాన అవకాశాలు కల్పించడం జరగాలి. నేటి యువతకు అవకాశాలు ఎక్కువవున్నాయి. కానీ, సరైన మార్గంలో నడవక సమయాన్ని, జీవితాన్ని వధా చేసుకుంటే, భవిష్యత్ ప్రశ్నార్థకమవుతుంది. నిజమైన విజయానికి సబబైన 'లక్ష్యం, క్రమశిక్షణ, మంచి ఆదర్శాలు చాలా అవసరం. నేటి యువత సోషల్ మీడియాతో సమయం వధా చేయక, నిజమైన కషిని అభ్యసిస్తూ, నిర్దేశించుకున్న లక్ష్యం దిశగా నిరంతర కషి సల్పాలి. 'ఉన్నతంగా ఆలోచించడం అలవాటు చేసుకుంటే, మనకు మనమే మార్గదర్శకులుగా మారతాం. ఒక లక్ష్యాన్ని ఏర్పరచుకోండి. దాన్నే, మీ జీవిత లక్ష్యం చేసుకోండి, దాన్నే ధ్యానించండి, దాన్నే కలగనండి, దాన్నే శ్వాసించండి. ఇదే విజయానికి మార్గం' అంటూ యువతకు స్వామి వివేకానంద మార్గనిర్దేశం చేశారు. మరి ఒకటికి పలుమార్లు, ఈ సందేశాన్ని మననం చేసుకుంటూ, మనసులో ఒక సత్సంకల్పం సంకల్పించుకోవాలి నేటి యువత. నేటి మహిళా శిరోమణి, కల్పనా చావ్లా 'ఆకాశమే హద్దు' అని నిరూపించిన భారతీయ వ్యోమగామి. సాహసం, పట్టుదల, లక్ష్య సాధన ఎలా ఉండాలో ఆమె జీవితం నేర్పిస్తుంది. ఆయా రంగాల్లో ఉన్నతంగా ఎదిగిన మహిళా మణుల జీవిత చరిత్రలు తప్పక చదవాలి. మనిషి పుట్టుకనుండి కుటుంబజీవితంలో, స్త్రీ పాత్రను పాక్షిక రహితంగా సరిచూసినప్పుడు, భార్య భర్తలో అర్ధాంగి కంటే ఏంతో ఎక్కువ. స్త్రీ మనసులో ఆత్మీయత ఉంటుంది. మాతత్వం ఉంటుంది. వాత్సల్యం అధికంగానే ఉంటుంది. మహిళాశక్తి అపరిమితం. ఆమె స్వయం సమద్ధిగా ఆలోచించగలదు. నిర్ణయాలు తీసుకోగలదు. స్త్రీ స్వయం సమద్ధి వ్యక్తిగత విజయమే కాదు, సమాజ పురోభివద్ధికి మార్గదర్శకం. గౌరవించండి, ప్రోత్సహించండి. నడిచే ప్రతి అడుగులో ఆమెకు తోడుగా నిలవండి. మహిళాశక్తి వికాసమే సమాజాభివద్ధి.

- నడింపల్లి కాదంబరి జ్యోతి,
విశ్రాంత అధ్యాపకురాలు, విజయవాడ.

అంతర్జాతీయ మహిళా దినోత్సవ శుభాకాంక్షలతో...
హ్యాపీ ఉమెన్స్ డే

ప్రతి మహిళ ఆర్థికంగా బలపడాలి...
సమాజంలో గౌరవంగా బ్రతకాలి...
మహిళలందరి ముఖంలో
చిరునవ్వు వుండాలి...
మహిళా సాధికారతకోసం
అహర్నిశలు కష్టపడదాం...
మానేపల్లి ఝాన్సీకుమారి
సర్పంచ్, పోలుకొండ,
నందివాడ మండలం, కృష్ణాజిల్లా.
ఎస్.విమలకుమారి
పంచాయతీ కార్యదర్శి, పోలుకొండ
నందివాడ మండలం, కృష్ణాజిల్లా.

8th MARCH
అంతర్జాతీయ మహిళా దినోత్సవ శుభాకాంక్షలు
స్త్రీ లేకపోతే... జననం లేదు
స్త్రీ లేకపోతే... గమనం లేదు
స్త్రీ లేకపోతే... సృష్టిలో జీవం లేదు
స్త్రీ లేకపోతే... అసలు సృష్టే లేదు...
కంటిపాపలా కాపాడే 'స్త్రీ' మూర్తికి...
అంతర్జాతీయ మహిళా దినోత్సవ శుభాకాంక్షలు...
డి. దుర్గా నాగమల్లిక
డిప్యూటీ తహశీల్దార్,
నందివాడ మండలం, కృష్ణాజిల్లా.
జి.రాహేలు
రీ సర్వే డిప్యూటీ తహశీల్దార్
నందివాడ మండలం, కృష్ణాజిల్లా.

అంతర్జాతీయ మహిళా దినోత్సవ శుభాకాంక్షలు

సమస్యలను ఛేదిస్తూ...
సవాళ్ళను అధిగమిస్తూ...
సమానత్వ పోరులో
ముందుకెళదాం...
ఐసిడిఎస్ ప్రాజెక్ట్ - గుడివాడ
అర్జా విజయ ఫ్లోరెన్స్
సిడిపిఓ, గుడివాడ
గుడ్లవల్లేరు సెక్టార్
ఈపూరి వాణి
ఐసిడిఎస్ సూపర్‌వైజర్, గుడివాడ
యూనియన్ అధ్యక్షురాలు : కొడాలి అమ్మాజి
మండల అధ్యక్షురాలు : పి.జయలక్ష్మి
గుడ్లవల్లేరు, అంగలూరు, విన్నకోట, చంద్రాల, పురిటిపాడు, శేరీదగ్గుమిల్లి, తాడిచర్ల గ్రామాల అంగన్‌వాడీ కార్యకర్తలు, ఆయాలు

అంతర్జాతీయ మహిళా దినోత్సవ శుభాకాంక్షలతో...

సమస్యలను ఛేదిస్తూ...
సవాళ్ళను అధిగమిస్తూ...
సమానత్వ పోరుతో
ముందుకెళదాం...
మహిళలందరికీ అంతర్జాతీయ
మహిళా దినోత్సవ శుభాకాంక్షలు...
యాసం శివనాగలక్ష్మి, హెచ్.డబ్ల్యు.ఓ., మోపిదేవి

అంతర్జాతీయ మహిళా దినోత్సవ శుభాకాంక్షలు
సమస్యలను ఛేదిస్తూ... సవాళ్ళను అధిగమిస్తూ...
సమానత్వ పోరులో ముందుకెళదాం...
ఐసిడిఎస్ ప్రాజెక్ట్ - గుడివాడ
- డోకిపర్రు సెక్టార్

అర్జా విజయ ఫ్లోరెన్స్
సిడిపిఓ, గుడివాడ
యూనియన్ అధ్యక్షురాలు
పి.వెంకటేశ్వరమ్మ
యూనియన్ కార్యదర్శి
మహంకాళమ్మ
ఈపూరి వాణి
ఐసిడిఎస్ సూపర్‌వైజర్, గుడివాడ
డోకిపర్రు, పెంజెండ్ర, చిత్రం, కూరాడ, మామిడికోళ్ళ, వెలుతురుమిల్లి, పోలిమెట్ల
కూచికాయలపూడి, శేరీకల్వపూడి అంగన్‌వాడీ కార్యకర్తలు, ఆయాలు

అంతర్జాతీయ మహిళా దినోత్సవ శుభాకాంక్షలు
సమస్యలను ఛేదిస్తూ... సవాళ్ళను అధిగమిస్తూ...
సమానత్వ పోరులో ముందుకెళదాం...
ఐసిడిఎస్ ప్రాజెక్ట్ - గుడివాడ

అర్జా విజయ ఫ్లోరెన్స్
సిడిపిఓ, గుడివాడ
ప్రాజెక్ట్ అధ్యక్షురాలు
వై.గీత
ప్రాజెక్ట్ కార్యదర్శి
టి.వాణి
ఐసిడిఎస్ సూపర్‌వైజర్లు
భవానీ, జయంతి, జ్యోతి, శిరీష, నజీరున్నీసా, వాణి.
సెక్టార్ లీడర్స్ : త్రివేణి, అమ్మాజీ, రమాదేవి, నిర్మల జ్యోతి, మేరీ కుమారి, సుగుణ, వెంకటేశ్వరమ్మ, విజయలక్ష్మి మరియు అంగన్‌వాడీ కార్యకర్తలు, హెల్పర్లు

అంతర్జాతీయ మహిళా దినోత్సవ శుభాకాంక్షలు
సమస్యలను ఛేదిస్తూ... సవాళ్ళను అధిగమిస్తూ...
సమానత్వ పోరులో ముందుకెళదాం...
ఐసిడిఎస్ ప్రాజెక్ట్
- గుడివాడ
- కవుతరం సెక్టార్

యూనియన్ అధ్యక్షురాలు
జి.విజయలక్ష్మి
యూనియన్ కార్యదర్శి
నవిత, చాముండేశ్వరి
అర్జా విజయ ఫ్లోరెన్స్
సిడిపిఓ, గుడివాడ
ఈపూరి వాణి
ఐసిడిఎస్ సూపర్‌వైజర్, గుడివాడ
వడ్లమన్నాడు, కవుతరం, వేమవరం, రెడ్డిపాలెం, నక్కలపాలెం, కట్టవానిచెరువు, ఉలవలపూడి, గాదెపూడి, కొండిపాలెం, నాగవరం అంగన్‌వాడీ కార్యకర్తలు, ఆయాలు

అంతర్జాతీయ మహిళా దినోత్సవ శుభాకాంక్షలు

సృష్టికి మూల స్త్రీ...
అమ్మగా, ఆలిగా, సోదరిగా,
స్నేహితురాలిగా ఇలా
ఎన్నో బాధ్యతలు నిర్వహిస్తూ...
అన్ని రంగాల్లో రాణిస్తూ..
తమవంతు పాత్రను పోషిస్తున్న
మహిళా లోకానికి అంతర్జాతీయ
మహిళా దినోత్సవ శుభాకాంక్షలు
తుమ్మా రవి తుమ్మా సోములమ్మ
సర్పంచ్,
వెంకటాపురం గ్రామపంచాయతీ
గొరిపర్తి సుధాకర్
పంచాయతీ సెక్రటరీ
వెంకటాపురం గ్రామపంచాయతీ

అంతర్జాతీయ మహిళా దినోత్సవ శుభాకాంక్షలు
మహిళా సోదరీమణులందరికీ
అంతర్జాతీయ మహిళా దినోత్సవ శుభాకాంక్షలు
బొడ్డుపల్లి రంగమ్మ
ఎంపిటిసి, ఇలపర్రు గ్రామపంచాయతీ,
లక్ష్మీ నరసింహపురం, నందివాడ మండలం, కృష్ణాజిల్లా.

రఘునందన్‌కు జీవన సాఫల్య పురస్కారం

ప్రజాశక్తి - తిరువూరు : జాతీయ భాష హిందీ వ్యాప్తికి తిరువూరు ప్రాంత ప్రచారక్ ల సేవ అభినందనీయమని ఆంధ్ర సర్వోదయ సంఘం వ్యవస్థాపకులు యర్రమిల్లి బుచ్చిరాజు కుమారుడు వరప్రసాదరావు అన్నారు. తిరువూరులో 34 సంవత్సరాల నుంచి నిరా ఘాటంగా దక్షిణ భారత హిందీ ప్రచార సభ వారి హిందీ పరీక్షలకు శిక్షణిస్తూ జాతీయ భాషాభి వద్ధికి విశేషంగా కృషి చేయటమే కాకుండా ప్రతిజ్ఞ రచయిత పైడిమర్రి వెంకట సుబ్బారావు జీవిత చరిత్రను తెలుగు, హిందీ భాషలలో రచిం చి ఆయన ముఖచిత్రంతో భారతదేశంలోనే మొట్టమొదటి పోస్టల్ కవరును విడుదల చేయించిన హిందీ ప్రచారక్ రేపాక రఘునందన్ కు ఆంధ్ర సర్వోదయ సంఘం తరపున జీవన సాఫల్య పురస్కారంను వరప్రసాద్ తిరువూరు లోని సర్వోదయ పాఠశాలలో శుక్రవారం అందజేశారు.

మామిడిలో ఫ్రూట్స్ కవర్లు వాడండి

ప్రజాశక్తి - మైలవరం : మామిడిలో ఫ్రూట్స్ కవర్లు వినియోగించడం ద్వారా కాయ నాణ్యతగా ఉండటంతో పాటు ఎక్కువఆదాయం పొందవచ్చని ఇన్చార్జి ఉద్యాన అధికారి సోహైల్ అహ్మద్ రైతులకు సూచించారు. మండలంలోని మురుసుమల్లి, ములకలపెంట గ్రామాలలో మామిడి తోటలను పరిశీలించి రైతులకు శుక్రవారం అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మామిడికాయ ఎదుగుదల దశలో రకరకాల చీడపీడల నుండి ఫ్రూట్స్ కవర్లను వాడటం వల్ల తెగుల నుండి రక్షించుకోవచ్చు అన్నారు. ఫ్రూట్స్ కవర్లు ఉపయోగించిన మామిడికాయకు మార్కెట్లో మంచి ధర ఉంటుంది అన్నారు. ఫ్రూట్స్ కవర్లు ఉపయోగించే రైతులకు ఉద్యాన శాఖ ద్వారా సమీకత ఉద్యాన అభివృద్ధి పథకం కింద రాయితీలు పొందొచ్చన్నారు. రాయితీ కొరకు రైతులు సమన్వత రైతు సేవా కేంద్రంలో సంప్రదించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మామిడి రైతులు వ్యవసాయ శాఖ సిబ్బంది పాల్గొన్నారు.

సర్వేల భారం తగ్గించాలని వినతి

ప్రజాశక్తి - తిరువూరు : వైద్యారోగ్య కార్యకర్తలు, ఆశావర్కర్లకు ఇతర శాఖలకు సంబంధించిన సర్వేలు అప్పగించ వద్ద ని కోరుతూ శుక్రవారం మండలంలోని రాజుగూ డెం, చౌటపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల వైద్యా ధికారులకు వినతిపత్రాలు సమర్పించారు. తమ కు ఆరోగ్యశాఖాపరమైన సర్వేలతోనే అధిక సమ యం సరిపోతున్నందున పీ ఫోర్ సర్వే, ఇళ్ల పన్నుల వసూలు, ఎంఎస్ఎంఈ, ఇళ్ళ జియో ట్యాగింగ్, వలస కుటుంబాల నమోదు, ఇతర శాఖల వర్క్ ఫ్రం హెూం, ఈకేవైసీ సర్వే, ఆధార్ లేని పిల్లల వివరాల సేకరణ, ఎన్సీడీ, ఆర్సీహెచ్, ఇమ్యూనైజేషన్, ఫీవర్ సర్వే, ఎన్ఎస్ఈపీ, శానిటేషన్, డ్రైడే ఫ్రైడే, ఏఎన్ఎం ఏపీ హెల్త్ యాప్ సర్వేలు, గర్భిణీ స్త్రీలకు సేవలు, కిశోరబా లికలకు టెస్టులు చేయించడానికి 24 గంటల సమయం సరిపోవట్లేదని ఆవేదన వ్యక్తం చేశా రు. వైద్యారోగ్య శాఖ సర్వేలు తప్ప ఇతర శాఖల సర్వేల నుండి తమకుమినహాయింపు ఇవ్వాలని పీహెచ్సీల వైద్యాధికారులు డాక్టర్ శ్రావ్యపూర్ణిమ, డాక్టర్ భవానీలకు హెల్త్ సెక్రటరీలు వినతిప త్రాలు అందజేశారు.

కుట్టుమిషన్లు పంపిణీ

ప్రజాశక్తి కంచికచర్ల : కంచికచర్ల మండల పరిషత్ కార్యాలయం నందు అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా శనివారం వేడుకలు, కుట్టు మిషన్లు పంపిణీ చేస్తున్నట్లు మండల పరిషత్ అభివద్ధి అధికారిణి బిఎం లక్ష్మీ కుమార్ తెలిపారు. కుట్టు మిషన్ ట్రైనింగ్ తీసుకున్న ఎస్సీ మహిళలకు కుట్టు మిషన్లు పంపిణీ చేయడం జరుగుతుందని, ఈ కార్యక్రమానికి మండల పరిషత్ అధ్యక్షులు, మండల పరిషత్ సభ్యులు ప్రజాప్రతినిధులు, మండల స్థాయి అధికారులు పాల్గొనవలసిందిగా ఎంపీడీవో నేడు ఒక ప్రకటనలో కోరారు.

బోరు పంపుకు మరమ్మతులు

ప్రజాశక్తి - నందిగామ : వేసవి కాలంలో మంచినీటి ఎద్దడి నివారణ కోసం నందిగామ మండలం అడవిరావులపాడు గ్రామంలో మండల పరిషత్ నిధులు రూ. 8 వేలతో బోరు పంపు మరమ్మతులు శుక్రవారం వారం నందిగామ మండల పరిషత్ అద్యక్షుడు ఆకుల హనుమంతరావు (రంగా) చేయించారు. అనంతరం నందిగామ మండల పరిషత్ కార్యాలయం లో చలి వేటంద్రం ప్రారంభించారు. నందిగామ ఎంపిడిఓ శ్రీనివాసరావు, కార్యాలయం సిబ్బంది పాల్గొన్నారు.

మహిళలు స్వయం సమృద్ధి సాధించాలి : ఆర్‌డిఒ

ప్రజాశక్తి - తిరువూరు : మహిళలు తమశక్తి కొలది ఆయా రంగాల్లో స్వయం సమద్ధి సాధించినపుడే మహిళా సాధి కారత సాధ్యమవుతుందని రెవెన్యూ డివిజనల్ అధికారిణి కె .మాధురి అన్నారు .అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకుని స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా తిరువూరు బ్రాంచ్ ఆవరణలో ఉచిత వైద్య శిభిరం, స్వయం సిద్ధ రుణాలు పంపిణీ కార్యక్రమాన్ని శు క్రవారం బ్యాంక్ అధికారులు నిర్వహించారు. ఈ సంద ర్భంగా ముఖ్యఅతిథిగా పాల్గొన్న ఆర్డీఓ మాట్లాడుతూ మహిళాభివద్ధికి బ్యాంకులు అందచేస్తున్న రుణాలను సక్రమ పద్ధతిలో విని యోగించుకుని మహిళా సాధికారత దిశగా ముందుకు సాగాలని ఆమె సూచించారు. భవి ష్యత్ లో మీరు సాధించిన అభివద్ధిని ప్రత్యక్షంగా చూసేందుకు విధి నిర్వహణలో భాగంగా నేను ఎక్కడవున్నా మళ్ళీ తిరువూరు వస్తానని ఆర్‌డిఓ తెలిపారు. అనంతరం మహిళలు స్వయం ఉపాధి కల్పనలో భాగంగా స్టేట్ బ్యాంకు మెయిన్ బ్రాంచ్ మేనేజర్ పి.రవి కుమార్ మంజూరు చేసిన స్వయం సిద్ద రుణా లను ఆర్డీఓ మాధురి మహిళలకు అందచేశారు. ముందుగా ఏర్పాటు చేసిన వైద్య శిబిరానికి హాజరైన మహిళలకు డాక్టర్ రామకోటేశ్వరరావు మహిళలకు వైద్య పరీక్షలు నిర్వహించి మందు లు అందచేశారు. **ప్రజాశక్తి జగ్గయ్యపేట:** మండలంలోని చిల్లకల్లు ఐసిడిఎస్ కార్యాలయంలో శుక్రవారం అంతర్జాతీయ మహిళా దినోత్సవంను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సిడిపిఓ లక్ష్మి భార్గవి, ఏసీడీపీఓ నాగమణి లు మాట్లా డుతూ మహిళలు ప్రతి రంగంలో రాణించగల్గుతున్నరని అన్నారు. ప్రతి సంవత్సరం మార్చి 8 వ తేదీ అంతర్జాతీయ మహిళా దినోత్సవం జరుపుకోవడం జరుగుతుంది. ఈ సంవత్సరం మహిళా దినోత్సవం సందర్భంగా ఈత పోటీలలో ఛాంపియన్ గా నేపాల్, ఢిల్లీ, హైదరాబాద్, గోవా, బెంగళూరులలో నేషనల్ ఛాంపియన్ ట్రోఫీ గ్రహీత పి రమాదేవి, చార్టెడ్ అకౌంట్ పరీక్షలో సైతం 45 వ ర్యాంకు సాధించి విద్యలో విద్యా కుసుమం కూచి నాగిని లను సన్మానం చేశారు. అనంతరం అంగన్వాడీ కార్యకర్తలతో ర్యాలీ, మానవహారం, 2కె మారథాన్ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో చిల్లకల్లు ఐసిడిఎస్ సూపర్ వైజర్స్ ఉషారాణి, జ్వాల, రజని, భాగ్యలక్ష్మి, బీబీ జాన్, శారదా, అంగన్వాడి కార్యకర్తలు, గ్రామస్తులు పాల్గొన్నారు.

తిరువూరులో మహిళలకు రుణపత్రాలు అందిస్తున్న ఆర్‌డిఒ

మహిళా ప్రయాణీకులకు ఉచిత ఫ్రెష్ కార్డ్

ప్రజాశక్తి - విజయవాడ అర్బన్ : మహిళా దినోత్సవం పురస్కరించుకుని ప్రారంభించిన ప్రత్యేక కార్యక్రమంలో భాగంగా, మార్చి 7, 8 తేదీలలో తమ అన్ని మార్గాల్లో ఫ్రెష్‌బస్‌లో ప్రయాణించే మహిళలకు ఉచిత ఫ్రెష్ కార్డులను ఫ్రెష్‌బస్ అందజేస్తున్నట్లు ఆ సంస్థ ప్రతినిధి ఎం.కుమార్ ఒక ప్రకటనలో తెలిపారు. ఈ ఆఫర్ ఫ్రెష్‌బస్ వెబ్‌సైట్ లేదా యాప్ ద్వారా బుక్ చేసుకునే మహిళలకు మాత్రమే అందుబాటులో ఉంటుందన్నారు. దీని ద్వారా, వారు తమ తదుపరి 10 ట్రిప్పుల్లో ప్రతిదానికీ రూ.50 తగ్గింపు పొందొచ్చన్నారు. ఫ్రెష్‌బస్ ఫ్రెష్ కార్డ్ తరచుగా ప్రయాణించేవారికి ప్రతి ప్రయాణంలో పొదుపును అందిస్తుందన్నారు. అందువల్ల, క్రమం తప్ప కుండా ప్రయాణించే వ్యక్తులకు తాజా కార్డు మరింత ప్రయోజనకరంగా మారుతుందన్నారు. మహిళా దినోత్స వం పురస్కరించుకుని ఫ్రెష్‌బస్ మహిళల కోసం ప్రత్యేకంగా ఫ్రెష్ కార్డును తీసుకువచ్చిందని, మార్చి 7, 8 తేదీలలో ప్రయాణించే మహిళలకు ప్రత్యేకంగా ఫ్రెష్‌కార్డు లను అందించగలరన్నారు. దీని ద్వారా వారు తరువాత ఆరు నెలల పాటు చేసే 10 ట్రిప్పులపై రూ. 500 తగ్గింపు (ఒక్కో ట్రిప్పుకు రూ.50 తగ్గింపు)పొందగలరనీ తెలిపారు.

19న మిక్ కళాశాలలో ఆగమ-2025

ప్రజాశక్తి - కంచికచర్ల : స్థానిక మిక్ కాలేజ్ ఆఫ్ టెక్నాలజీ ప్రతి ఏటా నిర్వహించే జాతీయస్థాయి సాంకేతిక సమావేశం ఆగమ 2025 మార్చి 19న నిర్వహించను న్నట్లు కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ టి వంశీ కిరణ్ తెలిపారు. కార్యక్రమంలో భాగంగా విద్యార్థులకు పేపర్ ప్రజంటేషన్, క్విజ్, కోడింగ్, హాక్థాన్ వంటి పోటీలను నిర్వహిస్తున్నట్లు ప్రిన్సిపల్ తెలిపారు. దేశంలో బి.టెక్ వివిధ విభాగాలలో చదువుతున్న విద్యార్థులు, ఎం.టెక్, ఎం.సి.ఏ విద్యార్థులు ఈపోటీలకు అర్హులేనని తెలిపారు. ఈ పోటీలకు సంబంధించిన అన్ని వివరాలు కళాశాల వెబ్ సైట్ ఎంఐసిటెక్.ఇడియు.ఇన్ లో పొందుపరచినట్లు తెలిపారు. ఈ సందర్భంగా ఆగమ 2025 కరపత్రంను కళాశాలలో విడుదల చేసినట్లు ప్రిన్సిపాల్ తెలిపారు. ఈ కార్యక్రమంలో సిఇఓ డి. పాండురంగారావు, మేనేజ్‌మెంట్ మెంబర్ ఎం. సుహాస్, ప్రిన్సిపాల్ డాక్టర్ టి. వంశీ కిరణ్, ఆగమ 2025 కో ఆర్డినేటర్ లు ఇసిఇ విభాగాదిపతి డాక్టర్. సి హెచ్ పుల్లారావు, మెకానికల్ ప్రొఫెసర్ డాక్టర్. ఎస్. సురేంద్రనాథ్, వివిధ విభాగాధిపతులు పాల్గొన్నారు.

కరపత్రం ఆవిష్కరిస్తున్న దృశ్యం

టైలరింగ్‌లో శిక్షణకు దరఖాస్తులు ఆహ్వానం

ప్రజాశక్తి- తిరువూరు : వివిధ కార్పొరేషన్ల ద్వారా మహిళా స్వయం ఉపాధిని ప్రోత్సహించడానికి ఉచిత టైలరింగ్ శిక్షణా కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు తిరువూరు ఎంపీడీవో రవిబాబు తెలిపారు. బీసీ, కాపు, ఈబీసి, కమ్మ, రెడ్డి, క్షత్రీయ, ఆర్యవైశ్య, బ్రాహ్మణ కార్పొరేషన్ల ద్వారా 18 నుంచి 50 సంవత్సరాల లోపు మహిళలు ఈ శిక్షణకు దరఖాస్తు చేసు కోవచ్చని సూచించారు. ఆధార్, తెలుపు రేషన్ కార్డు, పాస్ పోర్ట్ సైజ్ ఫొటోలతో ఆన్లైన్లో లేదా గ్రామ సచివాలయాలలో దరఖాస్తు చేసుకోవాల న్నారు. వివరాలకు మండల పరిషత్ కార్యాల యంలో సంప్రదించాలని కోరారు.

చలివేంద్రాలు ఏర్పాటు

ప్రజాశక్తి - రెడ్డిగూడెం : రానున్న వేసవి కాలాన్ని దష్టిలో పెట్టుకుని రెడ్డిగూడెం మండలం, రెడ్డిగూడెం గ్రామపంచాయతీ మరియు రంగాపురం గ్రామ పంచా యతీల ఆధ్వర్యంలో చలివేంద్రాలు ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో సర్పంచులు మల్లాది రాణి, సునీల, టిడిపి మండల అధ్యక్షులు ముప్పిడి నాగేశ్వరరెడ్డి, కీరణ్ రెడ్డి, కార్యదర్శి రామారావు పాల్గొన్నారు.

ఔట్‌సోర్సింగ్ ఉద్యోగులను రెగ్యులర్ చేయాలని వినతి

ప్రజాశక్తి- నందిగామ : గృహ నిర్మాణ సంస్థ ఔట్సోర్సింగ్ ఉద్యోగులను రెగ్యులర్ చేయాలని గహ నిర్మాణ సంస్థ ఔట్సోర్సింగ్ ఉద్యోగులు మంత్రి నాదెండ్ల మనోహర్ కు సూచించారు. నందిగామ పట్టణంలో ఆంధ్రప్రదేశ్ వినియోగదారుల వ్యవహారాలు, ఆహారం, పౌరసరఫ రాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్‌కి ఔట్సోర్సింగ్ ఉద్యోగులు వినతి పత్రాన్ని అందజేశారు. రాష్ట్ర గృహ నిర్మాణ సంస్థ ఔట్సోర్సింగ్ ఉద్యోగులు 1983లో పక్కా గృహాలను సేకరించి కార్పొరేషన్ స్థాపించారని తెలిపారు. 2006వ సంవత్సరం నుండి చాలీచాలని జీతంతో పనిచేస్తున్నామని పేర్కొన్నారు. ఔట్సోర్సింగ్ ఉద్యోగులకు ప్రభుత్వ పథకాలకు అర్హులుగా గుర్తించాలని నాదెండ్ల మనోహర్ కీ తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎన్టీఆర్ జిల్లా ఔట్సోర్సింగ్ ఉద్యోగుల అధ్య క్షులు శేషం తిరుపతిరావు, బి రామారావు, పాల్గొన్నారు.

ఉపాధి హామీ సామాజిక తనిఖీ

ప్రజాశక్తి-ఉంగుటూరు : ప్రతి ఒక్కరూ వాటర్ కాల్ (ప్రతి గంటకూ మంచినీరు) తప్పకుండా నిర్వహించాలని జాతీయ గ్రామీణ ఉపాధి హామీ జిల్లా ప్రాజెక్ట్ డైరెక్టర్ ఎన్ వి శివప్రసాద్ యాదవ్ అన్నారు. మండలంలోని జాతీయ గ్రామీణ ఉపాధిహామీ పథకం 2023-2024 సంవత్సరంనకు సంబంధించిన మండల 16వ సామాజిక తనిఖీ ప్రజా వేదిక శుక్రవారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న శివప్రసాద్ యాదవ్ మాట్లాడుతూ మండలంలోని 5 డిఆర్పీల్లో గల 27 గ్రామ పంచాయతీలకు గాను 3 గ్రామాలు మినహా మిగిలిన 24 గ్రామ పంచాయతీల్లో గ్రామ సభలు నిర్వహించలేదని అన్నారు. మండలంలో 2251 పనులు ద్వారా 8.38 కోట్ల రూపాయల పనులు చేయడం, మెటీరియల్ ద్వారా 1.38 కోట్లు ఖర్చు చేయడం మంచి పరిణామం అని దీనిని ఇంకా అభివద్ధి చేయడానికి అర్హత కలిగిన ప్రతి ఒక్కరికీ పని కల్పించాలని సూచించారు. ఎస్ ఆర్ పి ఎస్ అచ్యుత రావు, ఒంబుడ్స్ మెన్ కె శ్రీనివాస రావు, ఎం పి పి వడ్లమూడి సరోజిని, పాల్గొన్నారు.

విద్యుత్ శాఖ దాడులు, జరిమానా

ప్రజాశక్తి - గంపలగూడెం : మండల వ్యాప్తంగా విద్యుత్ శాఖ అధికారులు నిర్వహించిన దాడుల్లో 2,283 కనెక్షన్లకు గానూ రూ:5.66,800 జిరి మన విధించినట్లు గంపలగూడెం ఆ శాఖ ఏఈ కొమ్ము వాసు తెలిపారు. శు క్రవారం నూజివీడు డివిజన్ పరిధిలో ఉన్న ఆ శాఖ అధికారులు 45 బందాలుగా ఏర్పడి పలు గ్రామాల్లో దాడులు నిర్వహించారు. ఈ విషయమై ఆ శాఖ ఏఈ వాసును ఆరా తీయగా, ఈ విషయాలు వెల్లడి చేశారు. గ్రామాల్లో విద్యుత్ కనెక్షన్లు పూర్వకాలం నాటి లోడుతోనే ఉండడాన్ని అధికారులు గమనించి, అవసరమైన లోడు స్థాయిని పెంచినట్లు చెప్పారు. డి ఈ డి పి ఈ విజయలక్ష్మి, నూజివీడు ఈ ఈ సత్యనారాయణ, తిరువూరు ఏడిఈ రామకష్ణ, ఇతర డివిజన్లో ఉన్న ఏడీఈలు పాల్గొన్నారు.

9న కార్నివాల్ సంబరాలు

ప్రజాశక్తి - విజయవాడ అర్బన్ : ఈనెల 9వ తేదీ ఆదివారం పోరంకి నిడమానూరు వద్ద గల మురళి రిసార్ట్ నందు పిడిలిట్ పెవికల్ కార్నివాల్ సంబరాలు జరుగుతున్నాయని ఈ వేడుకలకు రావాలని ఉప కార్మిక కమిషనర్ ఆశా రాణి ని ఆహ్వానించినట్లు ఎన్టీఆర్ జిల్లా ఫెవికాల్ బిజినెస్ డెవలప్మెంట్ ఆఫీసర్ వాసు చంద్ర తెలిపారు. ఈ సందర్భంగా కార్మిక కమిషనర్ కు ఆహ్వానం అందించినట్లు తెలిపారు . ఈ కార్యక్రమంలో గుంటూ రు, ఎన్టీఆర్, కృష్ణ జిల్లాల నుండి 2500 మంది కార్మిక కుటుంబాల. సభ్యులు హాజరవుతారని తెలిపారు . ఈ సందర్భంగా కుటుంబ సభ్యులకు ఆటలు,పాటలు, క్విజ్ సర్ప్రైజ్ గిఫ్ట్ లు, ఉంటాయని తెలిపారు . అలాగే హెల్త్ చెకప్ లు మంచి ఆహారం ఉదయం 10 గంటల నుంచి సాయంత్రం 5గంటల వరకు ఆనందంగా కుటుంబ సమే తంగా అందరూ వచ్చి సరదాగా సంతోషంగా గడుపు తారని అన్నారు. అధికారిని కలసిన వారిలో కార్మిక నాయకులు వి.బి.రాజు పలువురు పాల్గొన్నారు.

తడి, పొడి చెత్తపై అవగాహన

ప్రజాశక్తి-గుడ్లవల్లేరు : గ్రామంలో శానిటేషన్ నిర్వహణను జిల్లా బీసీ వెల్ఫేర్ ఆఫీసర్, మండల స్పెషల్ ఆఫీసర్ జి. రమేష్ శుక్రవారం పరిశీలించారు. ఈ సందర్భంగా మండలంలోని అంగలూరు పంచాయతీ పరిధిలోని పారిశుద్ధ కార్మికులు సేకరిస్తున్న తడి ,పొడి చెత్తను సేకరణ విధానాన్ని పరిశీలించి అనంతరం తడి పొడి చెత్త విడివిడిగా సేకరించాలని డ్వాక్రా మహిళలకు అవగాహన కల్పించారు. అనంతరం చెత్త నుండి సంపదను తయారు చేయు షెడ్లను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో టి. విజయ సారధి పంచాయతీ కార్యదర్శులు వి. ఎలీషా రావు ఏజెఎల్ నరసింహారావు, పంచాయతీ, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

భూముల రీసర్వే ప్రక్రియ పరిశీలన

ప్రజాశక్తి-మోపిదేవి : భూముల రీసర్వే ప్రక్రియ జరుగుతున్న తీరుతెన్నూలపై క్షేత్రస్థాయిలో నిశితంగా పరిశీలించేందుకు కృష్ణా జిల్లా కలెక్టర్ డీకే బాలాజీ శుక్రవారం మోపిదేవి మండలంలో పర్యటించారు. మండల పరిధిలోని మేళ్లమర్తిలంక గ్రామంలో అధికారులు లబ్ధిదారుల సమక్షంలో రీ సర్వే జరుగుతున్న విధానాలను పరిశీలించారు. కోసూరు వారి పాలెం సర్పంచ్ అనూష ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ను ఘనంగా సన్మానించారు. గ్రామ సమస్యలపై వినతిపత్రం సమర్పించారు. రైతుల నుంచి ఎటువంటి అపోహలు ఫిర్యాదులకు ఆస్కారం లేకుండా సమగ్రమైన విధానంలో రీ సర్వే చేపట్టాలని జిల్లా కలెక్టర్ ఈ సందర్భంగా అధికారులు సూచించారు. మోపిదేవి తహసిల్దార్ మేడపాటి శ్రీ విద్య, ఎంపీడీవో జంగం స్వర్ణ భారతి, తదితర అధికారులు కలెక్టర్ పర్యటనలో పాల్గొన్నారు. **ప్రజాశక్తి-అవనిగడ్డ :** రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన భూ సర్వే కార్యక్రమంలో భాగంగా మండల పరిధిలోని దక్షిణ చిరుగోలంక గ్రామంలో జరుగుతున్న భూ సర్వే ను జిల్లా కలెక్టర్ డీకే బాలాజీ శుక్రవారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన అధికారులతో మాట్లాడుతూ సర్వే పారదర్శకంగా ఉండాలని, సర్వే సందర్భంగా సంబంధిత రైతుకు సమాచారం ఇవ్వాలని, రైతు సమక్షంలోనే సర్వే చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఆర్డీవో కె స్వాతి భూ సర్వే రికార్డుల ఏడి జోషిల తాసిల్దార్ కే నాగమల్లేశ్వరరావు ఆర్ఐ బాలాజీ పాల్గొన్నారు.

మోపిదేవి మండలంలో సర్వే పరిశీలిస్తున్న కలెక్టర్

బాలోత్సవానికి పేర్లు నమోదు : గన్నె

ప్రజాశక్తి-గన్నవరం : గన్నవరం బాలికల ఉన్నత పాఠశాల ఆవరణలో 9వ తేదీన జరగనున్న బాలోత్సవం పిల్లల పండుగ కార్యక్రమంలో పాల్గొనే విద్యార్థినీ, విద్యార్థులు 8వ తేదీ సాయంత్రం ఐదు గంటల వరకు తమ పేర్లను నమోదు చేసుకునే అవకాశం కల్పిస్తున్నట్లు బాలోత్సవం అధ్యక్షులు గన్నె వెంకట్రావు తెలిపారు. గన్నవరం, ఉంగుటూరు, బాపులపాడు మండలాల్లో ఇంతకుముందు పేర్లు నమోదు చేసుకున్న వారంతా పోటీకి రావచ్చన్నారు. ఇంకా ఎవరైనా మిగిలి ఉంటే వారి పేర్లను ఎనిమిదవ తేదీ వరకు నమోదు చేసుకోవచ్చని చెప్పారు. అందరికీ భోజన సదుపాయం ఉంటుందన్నారు. ఎమ్మెల్యే యార్లగడ్డ వెంకట్రావు పోటీలను ప్రారంభిస్తారని తెలిపారు.

బాధితులకు సరుకులు అందిస్తున్న దృశ్యం

అగ్నిప్రమాద బాధిత కుటుంబాలకు సాయం

ప్రజాశక్తి-మచిలీపట్నంరూరల్ : మచిలీపట్నంలోని స్థానిక మూడు స్తంభాల సెంటర్లో గురువారం జరిగిన అగ్ని ప్రమాదం కారణంగా మూడు కుటుంబాలు కట్టుబట్టలతో మిగిలాయి. విషయం తెలుసుకున్న మైత్రీ ఫౌండేషన్ ప్రతినిధులు శుక్రవారం బాధిత కుటుంబాలకు 2 నెలలకు సరిపడా బియ్యం, నిత్యావసర సరుకులు (సుమారు 15,000 విలువ) వితరణ చేశారు. బందరు ట్రాఫిక్ ఎస్ ఐ వెంకటేశ్వరరావు చేతుల మీదుగా సదరు నిత్యావసర సరుకులు బాధితులకు అందజేశారు. మైత్రీ ఫౌండేషన్ అధ్యక్షులు వేణు కుమార్ కార్యదర్శి రాధ కష్ణ సభ్యులు వక్కంటి రమాదేవి,లైఫ్ స్టైల్ అనిల్, నిరంజన్ రావు,అయ్యప్ప పాల్గొన్నారు. .**ప్రజాశక్తి -నాగాయలంక :** మండలంలోని ఎదురుమొండి గ్రామ పంచాయతీ పరిధిలో గల బ్రహ్మయ్య గారి మూల ఆవాసంలో బసవయ్య ఇళ్ల అగ్ని ప్రమాదానికి గురి అయ్యి ఇల్లు పూర్తిగా కాలిపోయింది. అగ్ని ప్రమాదానికి గురైన కుటుంబానికి నాగాయలంక రెడ్ క్రాస్ సంస్థ తరపున, రెడ్ క్రాస్ ప్రెసిడెంట్ నాగాయలంక తహసీల్దార్ ఎమ్. హరినాథ్ , చైర్మన్ భోగాది. శివ విష్ణువర్ధన్, చేతుల మీదగా బియ్యం, సరుకులు, కూరగాయలు, వంట సామాగ్రి, నిత్యవసర వస్తువులు అందజేశారు. మాజీ జెడ్పిటిసి కన్నా నాగరాజు, ఎదురుమండీ సర్పంచ్ భర్త కన్నా వెంకటేశ్వరరావు (చిన్న) పాల్గొన్నారు.

పదోతరగతి విద్యార్థులకు అల్పాహారం

ప్రజాశక్తి-హనుమాన్‌జంక్షన్ (గన్నవరం) : ప్రభుత్వ పాఠశాల్లో పదో తరగతి చదువుకుంటూ పబ్లిక్ పరీక్షలు సిద్ధమైయ్యే విద్యార్థులకు ప్రోత్సాహిస్తూ లంక కిషోర్ లక్ష్మి దంపతులు ఆల్పాహారాన్ని అందజేశారు. బాపులపాడు మండలం వీరవల్లి లంక వీరయ్య జిల్లా పరిషత్తు హైస్కూల్‌లో పబ్లిక్ పరీక్ష రాసే పదో తరగతి విద్యార్థులకు సుంకర వెంకటేశ్వరరావు, ఉషశ్రీ ల జ్ఞాపకార్థం అల్లుడు కూతురు లంక రత్న కిషోర్ బాబు శ్రీలక్ష్మి దంపతులు అల్పాహారం ఏర్పాటు చేశారు. ఎంపీటీసీ అమతపల్లి సూర్యనారాయణ, మండాది రవీంద్ర, నళీనికాంత్, గోళ్ల విష్ణు పాల్గొన్నారు

యుటిఎఫ్ ఆధ్వర్యంలో మహిళా దినోత్సవ వేడుకలు

ప్రజాశక్తి-తోట్లవల్లూరు : మండల యుటిఎఫ్ శాఖ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు సిహెచ్. మైధిలి,ఎం. విజయశ్రీ ఆధ్వర్యంలో శుక్రవారం అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. తోట్లవల్లూరు ఎంపిపి ఎస్(మెయిన్) పాఠశాలలో నిర్వహించిన ఈ వేడుకలలో మండలంలో వివిధ స్థానాలలో సమాజానికి సేవ చేస్తూ ఉత్తమ ప్రతిభ కనబరిచిన మహిళలను ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా నిర్వహించిన సభకు ముఖ్య అతిథులుగా ఎస్.పి. మనోహర్ కుమార్ యుటిఎఫ్ రాష్ట్ర కార్యదర్శి,బి.కనకరావు, యుటిఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి,పి. వి.రమణ జిల్లా కార్యదర్శి విచ్చేసి అంతర్జాతీయ మహిళా దినోత్సవం ప్రాధాన్యతను గురించి వివరించారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయనీలు జి.స్వరాజ్యలక్ష్మి, ఎం. వీరమ్మ, కె. సౌజన్య,టి. నిర్మల, వి. సుమలత, డి. నళినికుమారి, పి. కుసుమ కుమారి, దిలీషాద్ బేగం, బి. సునత, చంద్రకళ, సిహెచ్. శిరీష, శాంతి,ఎస్. పార్వతి,జె. భాగ్యం,జె .లక్ష్మి తదితర మహిళలను శాలువాలు, బొకేల తో సత్కరించి కల్పనాచావ్లా పటాలను బహుకరించారు. కార్యక్రమం నిర్వహించిన మండల అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు, సహాయ కార్యదర్శి సి హెచ్. మైదిలి,ఎమ్.విజయశ్రీ,హిమ కుమారి లను అభినందించారు.

మహిళలను సత్కరిస్తున్న దృశ్యం

35 లీటర్ల నాటుసారా స్వాధీనం

ప్రజాశక్తి-మచిలీపట్నం రూరల్ : మచిలీపట్నం మండలం కేపీటీ పాలెం గ్రామంలో ఎక్సైజ్ అధికారులు శుక్రవారం దాడులు నిర్వహించారు. నాటుసారా అక్రమణ రవాణాకు పాల్పడుతున్న కొపనాతి రామకష్ణ, ఒడుగు పున్నయ్య అనే ఇద్దరు వ్యక్తులను అరెస్ట్ చేశారు. వారి నుంచి 35లీటర్ల నాటుసారా, సారా రవాణాకి ఉపయోగించిన ఒక ఫైబర్ బోటును స్వాధీనం చేసుకున్నట్టు ఎక్సైజ్ ఎన్ఫోర్సుమెంట్ ఎస్ఐ రామశేషయ్య తెలిపారు.

బాధ్యతలు స్వీకారం

ప్రజాశక్తి కలక్టరేట్ (కృష్ణా) : కృష్ణాజిల్లా డిఆర్‌డిఏ పీడీగా వై హరహరనాథ్ బాధ్యతలు చేపట్టారు. పశ్చిమగోదావరి జిల్లా గహ నిర్మాణ సంస్థ పనిచేస్తూ కృష్ణా జిల్లా డి ఆర్‌డిఏ పీడీ గా బదిలీపైగా వచ్చారు. బాధ్యతలు స్వీకరించిన అనంతరం జిల్లా కలెక్టర్ డీకే బాలాజీని ఆయన నివాసంలో మర్యాదపూర్వకంగా కలిసి పూల మొక్క అందజేశారు.

కలెక్టర్‌కు పుష్పగుచ్ఛం అందిస్తున్న హరహరనాథ్

మోహన్ రావు మృతి తీరని లోటు : ఎంఎల్ఎ

ప్రజాశక్తి-గూడూరు : గూడూరు మండలం చిట్టి గూడూరు గ్రామం వద్ద గురువారం జరిగిన యాక్సిడెంట్లో మృతి చెందిన ఆకుమురు గ్రామ తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు బొల్లా రామ్మోహన్రావు పార్థివదేహానికి పెడన నియోజక శాసనసభ్యులు కాగిత కృష్ణ ప్రసాద్ పార్టీ జెండా కప్పి పూలమాలలు వేసి నివాళి అర్పించారు. ఈ సందర్భంగా రామ్మోహన్‌రావు కుటుంబ సభ్యులను పరామర్శించి తెలుగుదేశం పార్టీ ఎప్పుడు అండగా ఉంటుందని తెలిపారు. మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు పోతన స్వామి,రాష్ట్ర ఎస్సీ సెల్ కార్యదర్శి గోపి నాగబాబు, మాజీ ఎంపీపీ కాసగాని శ్రీనివాసరావు, రాష్ట్ర తెలుగు యువత కార్యదర్శి ఎన్ ఏ బేగ్ తదితరులు నివాళులర్పించారు.

ముఠా కార్మికుల సమస్యల పరిష్కారానికి కృషి : ఎంఎల్ఎ

ప్రజాశక్తి - గుడివాడ : టిడ్కో కాలనీ వాసుల రవాణా ఇబ్బందులను తొలగించేలా ఆర్టీసీ బస్సు సర్వీసులు అందుబాటులోకి తీసుకొస్తామని ఎమ్మెల్యే వెనిగండ్ల రాము అన్నారు. శుక్రవారం పట్టణంలోని పలు ప్రాంతాల్లో మీకోసం మీ వెనిగండ్ల పర్యటన నిర్వహించారు. ఈ పర్యటనలో భాగంగా బంటుమిల్లి రోడ్డులోని ముఠా కార్మికుల సమస్యలను అడిగి తెలుసుకుని సమస్యల పరిష్కారానికి ప్రత్యేకంగా దృష్టి పెడతానని వారికి భరోసా ఇచ్చారు. టిడ్కో కాలనీలో నివాసముంటున్న వారికి రవాణా సౌకర్యం కల్పించాలని కోరారు. స్పందించిన ఎమ్మెల్యే ఆర్టీసీ అధికారులతో మాట్లాడి త్వరలో కాలనీకు రవాణా సౌకర్యం ఏర్పాటు చేస్తామన్నారు.

పంచాయతీ కార్యాలయం సందర్శన

ప్రజాశక్తి-గుడ్లవల్లేరు : కేరళ రాష్ట్రానికి చెందిన కిలా సంస్థ ప్రతినిధులు మండల కేంద్రమైన గుడ్లవల్లేరు పంచాయతీ కార్యాలయాన్ని శుక్రవారం సందర్శించారు. గుడ్లవల్లేరు పంచాయతీ అందిస్తున్న సేవలను గుర్తించారు. ఈ సందర్భంగా కేరళ రాష్ట్ర సమస్థ ఐఎస్ఓ సర్టిఫికెట్ల్‌లో చేయవలసిన మార్పులు చేర్పులు కొరకు సందర్శించినట్లు బృంద సభ్యులు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో గ్రామ స్పష్టల్ ఆఫీసర్ టి. విజయ సారథి, గ్రామ కార్యదర్శి ఏజేఎల్ నరసింహారావు, పంచాంయతీ, సచివాల సిబ్బంది పాల్గొన్నారు.

సుబ్రహ్మణ్యేశ్వర స్వామి సేవలో కలెక్టర్

ప్రజాశక్తి-మోపిదేవి: మండలంలో అధికారిక కార్యక్రమాల్లో పాల్గొనే క్రమంలో శుక్రవారం జిల్లా కలెక్టర్ డీకే బాలాజీ మోపిదేవి సుబ్రహ్మణ్యేశ్వర స్వామి దేవస్థానా నికి విచ్చేశారు. ఈ సందర్భంగా శ్రీ వల్లి దేవ సేన సమేత శ్రీ సుబ్రహ్మణ్యేశ్వర స్వామి దేవస్థానంలో కలెక్టర్ ప్రత్యేక పూజలు నిర్వహించారు. దేవాలయ అధికారులు అర్చకులు కలెక్టర్కు స్వాగతం పలికారు. అనంతరం కలెక్టర్ నాగపుటల్లో పాలు పోసి మొక్కు చెల్లించుకున్నారు.

సాంకేతిక రంగంలో డిప్లమో ఇంజినీర్ల పాత్ర కీలకం

ప్రజాశక్తి-ఉయ్యూరు : నేటి సాంకేతిక రంగంలో డిప్లమో ఇంజనీర్ల పాత్ర చాలా ముఖ్యమైనదని భవిష్యత్తులో కూడా డిప్లమో ఇంజనీర్లకు ఆదరణ ఉంటుందని దోనేపూడి స్మిత(యూఎస్ఏ) అన్నారు. గురువారం సాయంత్రం మండలంలోని కలవపాముల పాలిటెక్నిక్ కళాశాల 12వ వార్షికోత్స వేడుకలకు ముఖ్యఅతిథిగా స్మిత హాజరయ్యారు. గ్రామీణ ప్రాంత వాతావరణంలో జ్యోతి పాలిటెక్నిక్ కాలేజ్ స్థాపించి దానిని రాష్ట్రస్థాయిలోనే పేరెన్నిక గన్న కళాశాలగా గుర్తింపు తెచ్చిన సెక్రటరీ అండ్ కరస్పాండెంట్ సూరపనేని వెంకటరమణ కు అభినందనలు తెలియజేస్తున్నానని ఆమె అన్నారు. అనంతరం ముఖ్యఅతిథి స్మితకు కళాశాల సెక్రటరీ వెంకటరమణ, ప్రిన్సిపాల్ జన్ను శివకుమార్, కళాశాల సిబ్బంది దుశ్శాలువాతో సత్కరించి అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పి గోపాలకష్ణ, పసలపూడి మురళీకృష్ణ పాల్గొన్నారు.

నేడు జాతీయ లోక్ అదాలత్

ప్రజాశక్తి కలక్టరేట్ (కృష్ణా) : ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర న్యాయ సేవాధికార సంస్థ, జిల్లా న్యాయ సేవాధికార సంస్థ చైర్ పర్సన్, జిల్లా ప్రధాన న్యాయమూర్తి అరుణ సారిక ఆదేశానుసారం శనివారం జాతీయ లోక్ అదాలత్ నిర్వహిస్తున్నట్లు కష్ణా జిల్లా న్యాయసేవాధికార సంస్థ కార్యదర్శి కె.వి.రామ కష్ణయ్య తెలిపారు. కష్ణా, ఎన్టీఆర్ జిల్లాలు, ఏలూరు జిల్లాలోని నూజివీడు, కైకలూరు కోర్టుల పరిధిలో ఈ జాతీయ లోక్ అదాలత్ నిర్వహిస్తామని అన్నారు. కావున రాజీ పడదగిన కిమినల్ కేసులు, చెక్ బౌన్స్ కేసులు, మోటారు వాహన ప్రమాద క్లైంలు, అని రకాల సివిల్ కేసులు రాజీ చేసుకొనవచ్చని తెలిపారు.

పల్లాను కలిసిన బొబ్బా గోవర్ధన్

ప్రజాశక్తి-అవనిగడ్డ : ఎన్నారై, టిడిపి నియోజకవర్గ నాయకులు బొబ్బా గోవర్ధన్ పార్టీ రాష్ట్ర అధ్యక్షులు పల్లా శ్రీనివాసరావును శుక్రవారం కలసి నియోజకవర్గ సమస్యలు వివరిం చారు. ఈ సంద ర్భంగా నియోజక వర్గంలోని అవనిగడ్డ-కోడూరు రహదారి పామర్రు నుంచి కొడాలి మీదుగా చల్లపల్లి రహదారి సమస్యను ఆయన దష్టికి తీసుకెళ్లారు. ముఖ్యంగా ఈ రహదారుల్లో ప్రజలు ప్రయాణం చేసేందుకు పలు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలుపుతూ ఈ సమస్యలు తీసుకువెళ్లి పరిష్కారానికి సహకరించాలని గోవర్ధన్ కోరారు.

12 నుండి చౌడేశ్వరిదేవి జ్యోతిర్మహోత్సవాలు

ప్రజాశక్తి-మచిలీపట్నంరూరల్ : మచిలీపట్నంలోని స్థానిక చింతగుంటపాలెం దేవాంగులపేటలో శ్రీమత్ చౌడేశ్వరిదేవి జ్యోతిర్మహొత్సవములు ఈ నెల 12 నుండి 15 వరకు వైభవంగా నిర్వహిస్తున్నట్లు ఉత్సవ కమిటీ సభ్యులు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 12న బూసం కోట వెంకట శ్యామలరావు, కనకదుర్గ దంపతులచే ఆనపూజ మహొత్సవాలు ప్రారంభమవుతాయని అన్నారు.13న జ్యోతిప్రజ్వలన,14 న అన్నప్రసాదం, 15 న నగరోత్సవం (కత్తుల వూరేగింపు)జరుగుతాయని, భక్తులు విజయవంతం చేయాలన్నారు.

రొండి కృష్ణకు ఎంఎల్‌సి ఇవ్వాలి

ప్రజాశక్తి - గుడివాడ : జిల్లాలో కూటమి అభ్యర్థులు విజయం సాధించటంలో ముఖ్యమైన పాత్ర పోషించిన కష్ణాజిల్లా మాజీ గ్రంథాలయ సంస్థ ఛైర్మన్ రొండి కృష్ణ యాదవ్‌కు ఎమ్మెల్సీని కేటాయించాలని యాదవ సంఘం డిమాండ్ చేశారు. శుక్రవారం స్థానిక ఏలూరురోడ్డులోని కృష్ణమందిరంలో యాదవ సంఘం నాయకులు స్టేడియ కమిటి సంయుక్త కార్యదర్శి కిలారపు రంగప్రసాద్ మాట్లాడుతూ జిల్లాలో కూటమి అభ్యర్థులు విజయం సాధించటంలో రొండి కష్ణయాదవ్‌కి ఎమ్మెల్సీ పదవి కేటాయించాలన్నారు. వీర్ల శ్రీరామ్, కఠారి రామ్‌కుమార్, మెరుగుమాల శివరామకష్ణ, కొలుసు గణపతి, రాజా పాల్గొన్నారు.

ఉద్యోగులకు అవగాహన

ప్రజాశక్తి - ఇబ్రహీంపట్నం : 54 వ జాతీయ భద్రతా వారోత్సవాల సందర్భంగా డాక్టర్ నార్లతాతారావు తాప విద్యుత్ కేంద్రము లోని సేవ భవన సముదాయంలోని మూడవ అంతస్తులోని సమావేశ మందిరంలో పారిశ్రామిక భద్రత, ఆరోగ్యము పర్యావరణ పరిరక్షణలో ఉద్యోగుల పాత్ర అనే అంశము పై సదస్సును ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము డిప్యూటి ఛీఫ్ ఇన్స్పెక్టర్ ఆఫ్ ఫ్యాక్టరీస్ టి. రాజు ప్రారంభించారు. ఈ సందర్భముగా ఆయన మాట్లాడుతూ ప్రతి ప్రమాదము జరుగకుండా ముందస్తు జాగ్రత్తలు తీసుకోవడం ద్వారా మానవ తప్పిదాలు జరగకుండా నివారించవచ్చునని అన్నారు. భద్రత సూచనలు సలహాలు ప్రతి ఒక్కరు పాటించాలి. అనంతరం చీఫ్ ఇంజనీర్ చీఫ్ ఇంజినీర్ టి. నాగరాజు మాట్లాడుతూ భద్రత సంకల్ప బలము ప్రతి ఒక్కరు అభివద్ధి జేసుకోవాలన్నారు. కర్మాగారాల మేనేజర్ శేషాద్రి శేఖర్ భద్రతావారోత్సవాల ప్రాధాన్యతను వివరించారు. భద్రతాధికారి యం. నాగబాబు అందరి చేత భద్రత ప్రతిజ్ఞ చేయించారు. కార్యక్రమములో పర్యవేక్షక ఇంజినీర్ పరిపాలనా విభాగము కె.వి. నాగేశ్వరరావు, పర్య వేక్షక ఇంజనీర్స్ ప్రదమ దశ టి.యు.యన్. శ్రీనివాస్, ద్వితీయ దశ తిరుమలప్రసాద్, పర్యవేక్షక ఇంజినీర్ తతీయ దశ పి. ప్రసాద్, చతుర్ధ దశ పి. అనురాధ, పంచమ దశ మల్లికార్జున రావు, సివిల్ విభాగము రమణమూర్తి పాల్గొన్నారు.

నిందితులు అరెస్టు

ప్రజాశక్తి - జగ్గయ్యపేట : జగ్గయ్య పేట ఇన్‌స్పెక్టర్ వెంకటేశ్వర్లుకు అందిన సమాచారం మేరకు శుక్రవారం జగ్గయ్యపేట సర్కిల్ పరిధిలోని గరికపాడు చెక్‌పోస్ట్ సమీపంలో చోరీ సొత్తుతో సహా నిందితుడిని అదుపులోకి తీసుకున్నారు. పోలీసుల కథనం ప్రకారం... అతని వద్ద నుండి సుమారు 20 లక్షల విలువైన 220 గ్రాముల బంగారు ఆభరణాలను స్వాధీనం చేసుకుని నిందుతుడిని అరెస్టు చేసినట్లు తెలిపారు. జగ్గయ్యపేట పోలీసు స్టేషన్ పరిధిలో జరిగిన చైన్ స్నాచింగ్ కేసులోని మరో ముద్దాయి తెలంగాణ రాష్ట్రం ఖమ్మం జిల్లా ముత్తవరం గ్రామానికి చెందిన గలంజీపల్లి శేఖర్ (27) అనే నిందితుడిని అదుపులోనికి తీసుకుని విదారించి అతని వద్ద నుండి మరో 36 గ్రాముల బంగారపు గొలుసును స్వాధీనం చేసుకుని అరెస్టు చేశారు. తక్కువ సమయంలో చాకచక్యంగా వ్యవహరించి పాత నేరస్తుడిని అరెస్ట్ చేయడం, నిందితుని వద్ద నుండి పూర్తి చోరీ సొత్తును స్వాధీనం చేసుకోవడంలో కీలకంగా వ్యవహరించిన జగ్గయ్య పేట ఇన్‌స్పెక్టర్ వెంకటేశ్వర్లు, జగ్గయ్యపేట ఎస్సై లు, రాజు, వెంకటేశ్వరరావు, వారి సిబ్బందిని నగర పోలీసు కమిషనర్ అభినందించారు.

దుర్గమ్మను దర్శించుకున్న నీతి ఆయోగ్ సభ్యుడు

ప్రజాశక్తి - వన్‌టౌన్ : ఇంద్రకీల క్షేత్ర అధిష్టానదేవత శ్రీ కనకదుర్గమ్మ వారిని శుక్రవారం మధ్యాహ్నం భారత ప్రభుత్వ- నీతి ఆయోగ్ సభ్యుడు డాక్టర్ విజయ్ కుమార్ సరస్వత్ దర్శించుకున్నారు. అమ్మవారి దర్శనం అనంతరం వీరికి వేద పండిత ఆశీర్వచనం, చిత్రపటం, ప్రసాదం అందజేశారు.

జనసేనలో చేరిక

ప్రజాశక్తి - భవానీ పురం : జనసేన పార్టీలో వైసిపి నాయకులు, ట్రైకార్ మాజీ డైరెక్టర్ మద్దిల రామకష్ణ (ఎం.ఆర్.కె) చేరారు. శుక్రవారం విద్యాధరపురం భవానిపురం ప్రాంతాల్లో తన అనుచరులతో కలిసి భారీ ర్యాలీ నిర్వహించిన రామకష్ణ నాలుగు స్తంభాల సెంటర్ వద్ద అంబేద్కర్ విగ్రహానికి పూలమాలవేసి నివాళులర్పించారు .అనంతరం భవానిపురం హౌసింగ్ బోర్డ్ కాలనీలో ఉన్న విఎంసి కళ్యాణమండపంలో జనసేన ఎన్టీఆర్ జిల్లా అధ్యక్షులు సామినేని ఉదయభాను, ఎం ఎస్ ఎం ఈ చైర్మన్ తమ్మి రెడ్డి శివశంకర్ ల ఆధ్వర్యంలో జనసేన లో చేరారు. ఈ సందర్భంగా ఎంఎస్ఎంఈ చైర్మన్ శివశంకర్ మాట్లాడుతూ విజయవాడ పశ్చిమ నియోజకవర్గం లో జనసేన మరింతగా అభివద్ధి చెందాల్సిన అవసరం ఉందని ఇక్కడ జనసేన జెండా ఎగరాలని పిలుపునిచ్చారు.

బుడమేరు గండి ప్రాంతాలను పరిశీలించిన కలెక్టర్

ప్రజాశక్తి - ఇబ్రహీంపట్నం : 2024లో వచ్చిన బుడమేరు వరదల కారణంగా బుడమేరు డైవర్షన్ ఛానెల్, శాంతి నగర్, ఇబ్రహీంపట్నం మండలం వద్ద గండి పడిన ప్రాంతాన్ని స్థానిక రైతులు మరియు ఇరిగేషన్ శాఖ అధికారులతో కలిసి జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ శుక్రవారం పరిశీలించారు. అలాగే వెలగలేరు వద్ద దెబ్బతిన్న బుడమేరు రెగ్యులేటర్‌ను, బుడమేరు డైవర్షన్ ఛానెల్ వద్ద ఉన్న సైఫన్లను తనిఖీ చేసి, వాటి వద్ద ఉన్న సమస్యలను తెలుసుకుని అధికారులకు సమస్యలను పరిష్కరించాలని ఆదేశాలిచ్చారు. మైలవరం నియోజకవర్గంలో 2024 వరదల వల్ల జరిగిన ఇరిగేషన్ నష్టాల గురించి రైతులతో చర్చించడం జరిగింది. ఈ సందర్భంగా బుడమేరు, పులివాగు, కోతుల వాగులకు పడిన గండ్లు, మైనర్ ఇరిగేషన్ చెరువుల గురించి చర్చించారు. సంబంధిత అధికారులు అంచనా వ్యయాలను ప్రభుత్వానికి పరిపాలన అనుమతి కోసం పంపినట్లు తెలిపారు. అనుమతులు రాగానే వెంటనే పనులు ప్రారంభించి, వర్షాకాలం నాటికి ముందే పూర్తిచేస్తామని హామీ ఇవ్వటం జరిగినది. ఈ పనుల కోసం దాదాపు రూ. 100 కోట్లు అంచనాలతో కూడిన ప్రతిపాదనలను ప్రభుత్వానికి పంపినట్లు ఇరిగేషన్ అధికారులు

బుడమేరు గండి ప్రాంతాలను పరిశీలిస్తున్న కలెక్టర్ లక్ష్మీశ

తెలిపారు. శాంతినగర్, కవులూరు ప్రాంతాల్లో ఇటీవల వరదలకు బుడమేరులో గండ్లు పడిన ప్రాంతాన్ని అనంతరం వెలగలేరు రెగ్యులేటర్ ను జిల్లా కలెక్టర్ లక్ష్మి షా తో,జనసేన రాష్ట్ర అధికార ప్రతినిధి అక్కల రామ మోహన్ రావు (గాంధీ) పరిశీలించారు.ఈ కార్యక్రమం లో కొండపల్లి, కవులూరు, వెలగలేరు నాయకులు, రైతులు పాల్గొన్నారు.

బిర్లా ఓపస్ వినూత్న పెయింట్ స్టూడియో ప్రారంభం

ప్రజాశక్తి - విజయవాడ అర్బన్ : ఆదిత్య బిర్లా గ్రూప్‌లోని గ్రాసిమ్ ఇండస్ట్రీస్‌లో భాగమైన బిర్లా ఓపస్ పెయింట్స్ తన మొట్టమొదటి బిర్లా ఓపస్ పెయింట్ స్టూడియోను ప్రారంభించినట్లు సంస్థ సి ఈ వో.రక్షిత్ తెలిపారు .నగరంలోని ఓ హెూటల్ నందు ఏర్పాటు చేసిన సమావేశంలో వివరాలను తెలిపారు. ఈ సందర్భంగా వినియో గదారులు రంగులను ఎలా అన్వేషించాలి.. ఎంచుకోవాలో పునర్నిర్వచించే పరిశ్రమలో మొట్టమొదటి అనుభవ కేంద్రంగా దీన్ని తీర్చిదిద్దారు అని తెలిపారు. ఈ మైలురాయి ఆవిష్కరణ, ప్రీమియం ఆఫర్‌లు, నిజంగా లీనమయ్యే వినియోగదారుని అనుభవం ద్వారా పెయింట్, అలంకరణ పరిశ్రమను మార్చేందుకు బ్రాండ్ నిబద్ధతను సూచిస్తుంది అన్నారు.. ఈ కేంద్రం, వినియోగదారుల కోసం ప్రత్యేకమైన ఎంపికల ఎంపికతో 170కి పైగా ఉత్పత్తులను కలిగి ఉంది అన్నారు.. రాబోయే నెలల్లో న్యూఢిల్లీ, ముంబయి, నవీ ముంబయి, బెంగళూరు, హైదరాబాద్, కోల్‌కతా, లక్నో, జైపూర్, అహ్మదాబాద్, సూరత్‌లలో అదనపు అనుభవ కేంద్రాలను ప్రారంభించాలని కంపెనీ యోచిస్తోందని బిర్లా ఓపస్ పెయింట్స్ సీఈఓ రక్షిత్ హర్గవే పేర్కొన్నారు.

ఫ్రిజ్ పేలి సామాగ్రి ధ్వంసం

ప్రజాశక్తి - మైలవరం : ఇంటిలోని ఫ్రిడ్జ్ పేలటంతో ఆ ఇంట్లో ఉన్న సామాగ్రి ధ్వంసమయ్యాయి. ఈ సంఘటన శుక్రవారం తెల్లవారు జామున మైలవరం లోని పూ రగుట్టలో జరిగింది. వివరాలు ప్రకారం మరీదు నిరంజన్ రావు, రమాదేవిలు పురగుట్టలో ఇల్లు నిర్మించుకొని నివాసం ఉంటున్నారు. శుక్రవారం తెల్లవారుజామున వంట గదిలో ఉన్న ఫ్రిడ్జ్ ఒక్కసారిగా పెద్ద శబ్దం వచ్చి పేలటంతో ఫ్రిడ్జ్ ధ్వంసం అయింది.కిటికీలు, తలుపులు పగిలిపోయాయి. వారు మరొక రూములో నిద్రిస్తూ ఉండటంతో ఎలాంటి ప్రమాదం జరగలేదు. ఫ్రిడ్జ్ పేలుడు శబ్దానికి చుట్టుపక్క ప్రాంత ప్రజలు భయాందోళన గురయ్యారు. ఆ పేలుడు శబ్దం సుమారు అర కిలోమీటర్ వరకు వినిపించిందని స్థానికులు చెప్తున్నారు.

ఇఎస్ఐ డిస్పెన్సరీ వైద్య శిబిరం

ప్రజాశక్తి - జగ్గయ్యపేట : జగ్గయ్యపేట సమీపంలోని 65వ జాతీయ రహదారి ప్రక్కన గల శ్రీ వెంకట సాయి ఫుడ్ ప్లాజా లో గల కార్మికులకు, వారిమీద ఆధారపడిన కుటుంబ సభ్యులకు శుక్రవారం ఈఎస్ఐ ఆరోగ్య క్యాంపును ఏర్పాటు చేశారు. ఎస్ వి ఎస్ ఫుడ్ ప్లాజా సంస్థలలో గల కార్మికులందరికీ కూడా ఈఎస్ఐ నుంచి వచ్చు వైద్య మరియు నగదు ప్రయోజనాలు గురించి ముందుగా అవగాహన సదస్సు నిర్వహించారు. అనంతరం కార్మికులకు మరియు వారిమీద ఆధారపడిన 350 మంది కుటుంబ సభ్యులందరికీ కూడా ప్రాథమిక వైద్య పరీక్షలు నిర్వహించి, అనంతరం అవసరమైన మందులను కూడా వారికి అందించి జగ్గయ్యపేట పట్టణంలో గల ఈఎస్ఐ డిస్పెన్సరీ సేవలను అవసరమైనప్పుడు తప్పనిసరిగా వినియోగించుకోవాలని డిస్పెన్సరీ మెడికల్ ఆఫీసర్ డాక్టర్ విజయ దుర్గ, డాక్టర్ షలీనా తెలిపారు. ఈ కార్యక్రమానికి అవకాశం కల్పించిన ఎస్ వి ఎస్ ఫుడ్ ప్లాజా ప్రోపెయిటర్ గద్దె సుధీర్ కి కతజ్ఞతలు తెలిపారు. విజయవాడ ఈఎస్ఐ హాస్పిటల్ బోర్డు సభ్యుడు పూజా రాజేష్, డిస్పెన్సరీ సిబ్బంది, ఎస్ వి ఎస్ ఫుడ్ ప్లాజా సంస్థల ప్రతినిధి గంగవరపు సాంబ, కార్మికులు పాల్గొన్నారు.

విద్యారంగంలో సంస్కరణలు రావాలి: యూజిసి చైర్మన్

ప్రజాశక్తి - ఎడ్యుకేషన్ : విద్యారంగంలో సంస్కరణలతోనే దేశ ముఖచిత్రం మారుతుందని, స్వతంత్రత, సరళత, ఎంపికల ద్వారా ఉన్నతవిద్యను బలోపేతం చేసే దిశగా విశ్వవిద్యాలయాల గ్రాంట్ల సంఘం పలు చర్యలు తీసుకుంటోందని యూనివర్సిటీ గ్రాంట్స్ కమిషన్ చైర్మన్ ఆచార్య మామిడాల జగదీష్ కుమార్ అన్నారు. సిద్ధార్థ అకాడమీ ఆఫ్ జనరల్ అండ్ టెక్నికల్ ఎడ్యుకేషన్ స్వర్ణోత్సవాలను శుక్రవారం సాయంత్రం విజయవాడలోని పి.బి. సిద్ధార్థ కళాశాలలో ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా సిద్ధార్థ లోగోను ఆవిష్కరించి, టీజర్ విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆచార్య జగదీష్ కుమార్ మాట్లాడుతూ దేశంలో మూడొంతుల మంది ఉన్నతవిద్య, స్నాతకోత్తర విద్యలకు దూరమవుతున్నారని, వేరే రంగాల్లో స్థిరపడిన అనుభవం, అర్హతలున్నవారు యువతరాన్ని తీర్చిదిద్దడానికి బోధనరంగంలోకి రావాలని పిలుపునిచ్చారు. డిగ్రీలో సబ్జెక్టులతో సంబంధం లేకుండా విద్యార్థి నచ్చిన పీజీ కోర్సు చేసే వెసులుబాటును యూజీసీ తీసుకురావడం వల్ల ఉన్నతవిద్యను గాడిన పెట్టే ఆలోచన ఉందన్నారు. సిద్ధార్థ అకాడమీ అధ్యక్షులు మలినేని రాజయ్య, కార్యదర్శి పాలడుగు లక్ష్మణరావు ఈ సందర్భంగా యూజీసీ చైర్మన్ డాక్టర్ జగదీష్ కుమార్ ను సత్కరించారు. సభకు జగదీష్ ను అధ్యాపకురాలు అనురాధ పరిచయం చేశారు. డీన్ ఆచార్య రాజేష్ సి జంపాల వ్యాఖ్యాతగా సభానిర్వహణ చేశారు. ప్రొఫెసర్ జగదీష్ కుమార్ కు తొలుత కళాశాల డైరెక్టర్ వేమూరి బాబూరావు, ప్రిన్సిపాల్ డాక్టర్ మేకా రమేష్ స్వాగతం పలికారు. ఈ సందర్భంగా విద్యార్థులు ప్రదర్శించిన బుర్రకథ, శాస్త్రీయ నత్యం, జానపద కార్యక్రమాలను డాక్టర్ జగదీష్ కుమార్ ఆసక్తిగా తిలకించారు.

సిద్ధార్థ స్వర్ణోత్సవాలు ప్రారంభించిన ప్రొ. జగదీశ్ కుమార్

మాట్లాడుతున్న జగదీష్ కుమార్

9న నగరంలో డ్రామా జూనియర్స్ ఆడిషన్స్

ప్రజాశక్తి - విజయవాడ అర్బన్ : ఈ నెల 9వ తేదీన నగరంలోని హెూటల్ ఇలాపురం నందు తెలుగు డ్రామా జూనియర్స్ సీజన్ 8ఆడిషన్స్ జరుగుతాయని ఈవెంట్ ఇంఛార్జి పి.ప్రతాప్ ఒక ప్రకటనలో తెలిపారు.ఇప్పటికే విజయవంతంగా 7సీజన్ పూర్తి చేసి 8వ సీజనుకు ఆడిషన్స్ నిర్వహిస్తున్నట్లు తెలిపారు.4నుండి 12 సమత్సరాల వయస్సు గల పిల్లలు తమ ప్రతిభను చూపేందుకు చక్కని అవకాశం అన్నారు. చిన్నారుల కోసం జీ తెలుగు అందించే అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. వివరాలకు 903 258 1717 ఫోన్ ద్వారా తెలుసుకోవచ్చని అన్నారు.

పిల్లల పండుగ మహోత్సవం

-ప్రజాశక్తి - రెడ్డిగూడెం : రెడ్డిగూడెంలో నారాయణ ఇంగ్లీష్ మీడియం హై స్కూల్ నందు 10వ తరగతి విద్యార్థిని విద్యార్థులకు సరస్వతి పూజా కార్యక్రమం, పాఠశాల ఆవరణలో జరిగింది. తధానంతరం చిన్నారులకు అక్షరాభ్యాస కార్యక్రమం వేద పండితుల సమక్షంలో నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని అనుసరించి నారాయణ ఇంగ్లీష్ మీడియం హై స్కూల్ ప్రిన్సిపాల్ రాధాకృష్ణా రెడ్డి మాట్లాడుతూ ప్రతి ఒక్క విద్యార్థిని విద్యార్థులకు తమ స్కూలులో చదువుతున్న ప్రతి విద్యార్థిని విద్యార్థులకు తాము చాలా క్రమశిక్షణ నేర్పిస్తున్నామన్నారు. అనుభవం గల టీచర్స్ చే విద్యను బోధిస్తున్నామన్నారు. సాంస్కృతిక కార్యక్రమాలను ఏర్పాటు చేశారు. ముఖ్యంగా కూచిపూడి నాట్యం ఎంతగానో ఆకట్టుకుంది. చిన్నపిల్లల కళా నృత్యాలు కట్టిపడేశాయి.

ప్రాంగణ ఎంపికలు

ప్రజాశక్తి - వన్‌టౌన్ : ప్రముఖ అంతర్జాతీయ విద్యాసంస్థ జి.ఐ.జి స్కూల్ నిర్వహించిన ప్రాంగణ ఎంపికల్లో తమ కళాశాల విద్యార్థినులు ఎంపికైనట్లు ఎస్.ఆర్.ఎస్.వి బీఈడీ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఎ.ఎస్. కనకదుర్గ తెలిపారు. 2023-25 విద్యాసం వత్సరంలో బీఈడీ చదివిన విద్యార్థులకు నిర్వహించిన ఇంటర్వ్యూల్లో ప్రతిభ కనబరచిన ఎస్.తేజస్వి రూ 3.96 లక్షలు, పి.వి.డి మనీషా రూ 3 లక్షల వార్షిక ప్యాకేజీతో ఎంపికైనట్లు చెప్పారు. కళాశాల కార్యద్శి జి.సతీష్ మాట్లాడుతూ బి.ఈడీ కోర్సుతో పాటు అధునాతన బోధన పద్ధతులు, కమ్యూనికేషన్ స్కిల్స్ లో తమ విద్యార్థులకు శిక్షణ ఇస్తున్నట్లు చెప్పారు. కళాశాల కమిటీ అధ్యక్షుడు మహం కాళి మోహనరావు, కోశాధికారి గెల్లి నిరంజన్ తమ విద్యార్థులను అభినందించారు.

టిబి నియంత్రణకు రోగుల సహకారం ముఖ్యం

ప్రజాశక్తి - వన్‌టౌన్ : టిబి వ్యాప్తి నియంత్రణకు టి బి రోగులు సహకారం ఎంతో ముఖ్య మని టి బి వైద్య విభాగం అధికారులు విజ్ఞప్తి చేశారు. వైయస్సార్ (జక్కంపూడి) కాలనీ లోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల్లో శుక్రవారం 8, 9 తరగతి విద్యార్థులకు వరల్డ్ టీ బి డే సందర్భంగా టి బి నియంత్రణ అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న టి బి వైద్య విభాగం అధికారులు, సిబ్బంది ప్రజలకు, విద్యార్థులకు విజ్ఞప్తి చేశారు. టి బి అంటువ్యాధేగాని ప్రాణాంతకం కాదని, దాని నియంత్రణకు ప్రభుత్వం వైద్యులతో పాటుగా టి బి వ్యాధిగ్రస్తులు కూడా బాధ్యత వహించాలని టి బి సిబ్బంది పిలుపునిచ్చారు.

ప్రజాశక్తి
ప్రతి అక్షరం... ప్రజల పక్షం

పుట్టినరోజు, వివాహ వేడుక, పదవీ విరమణ, జయంతి, వర్ధంతి, శ్రద్ధాంజలి మరియు లీగల్ మొదలగు అన్నిరకాల ప్రకటనలకై...

మీ బంధు మిత్రులకు తక్కువ సమయంలో సమాచారం తెలపాలంటే తక్కువ ఖర్చుతో ప్రకటనలకై మీ సమీపంలోని ప్రజాశక్తి కార్యాలయంలో గానీ లేదా క్రింది నెంబర్‌కు గానీ సంప్రదించగలరు.
సెల్ నెం: 94900 99530, 94900 99218

విజ్ఞప్తి
స్థానిక వార్తలతో పాటు, జాతీయ, అంతర్జాతీయ వార్తలు, విశ్లేషణల సమాహారం... ప్రజాశక్తి. చందా దారులుగా చేరండి.
94900 99218, 9490099530 నెంబర్లను సంప్రదించండి.